# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


### ఇక వేగం పెంచండి..

పరిపాలనలో వేగాన్ని పెంచాల్సిన సమయం ఆసన్నమైందని, మంత్రివర్గ బృందం ఈ దిశగా సమర్థవంతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలన సృష్టించిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని, ఈ దశలో అలసత్వానికి తావులేదని ఆయన మంత్రులకు దిశానిర్దేశం చేశారు.





సూర్యాపేట | సోమవారం | 15-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:183 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## కూటమి ప్రభుత్వం పటిష్టంగా ఉంది

- విశాఖలో బీజేపీ 'సారథ్యం' యాత్ర ముగింపు సభకు హాజరైన జేపీ నడ్డా
- వైసీపీ అవినీతి పాలనకు మోదీ, బాబు ముగింపు పలికారు
- గత పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందంటూ తీవ్ర విమర్శలు
- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ప్రగతి పథంలో పయనిస్తోందని ఉద్ఘాటన

**అమరావతి,సెప్టెంబర్14,(నిజం చెప్తుతాం)**
ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అవినీతి, అప్రజాస్వామిక విధానాలతో అంధకారంలోకి వెళ్లిపోయిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ చీకటి రోజులకు చరమగీతం పాడారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. మోదీ, చంద్రబాబుల సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని అన్నారు. విశాఖపట్నంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేపట్టిన 'సారథ్యం' యాత్ర ముగింపు సభకు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "2014కు ముందు దేశంలో వారసత్వ, అవినీతి రాజకీయాలు రాజ్యమేలాయి.

### 200 రోజులు గడిచినా మృతదేహాలు

# వెలికితీయరా?

### ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 200 రోజులు పూర్తి

- ఆరుగురు కార్మికుల మృతదేహాలు ఇంకా వెలికితీయని ప్రభుత్వం
- కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- బాధితులకు పరిహారం కూడా ఇవ్వలేదని ఆరోపణ
- ఈ ఘటనపై బీజేపీ మౌనాన్ని ప్రశ్నించిన కేటీఆర్
- అధికారంలోకి రాగానే బాధితులకు న్యాయం చేస్తామని హామీ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు




**హైదరాబాద్,సెప్టెంబర్14, (నిజం చెప్తుతాం)**
శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం కూలిన ఘటన జరిగి 200 రోజులు దాటినా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ సర్కారు నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం 200 రోజులు గడిచినా ఆరుగురు బాధితుల మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది. వారి కుటుంబాలకు ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం అందించలేదు" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న సమస్యలకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపి హడావుడి చేసిన బీజేపీ.. ఎస్ఎల్‌బీసీ ఘటనపై ఎందుకు స్పందించడం లేదు? ఎందుకు ఎలాంటి దర్యాప్తు బృందాన్ని పంపలేదు? తెలంగాణలో కాంగ్రెస్ (ఛోటే భాయ్)ను బీజేపీ (బడే భాయ్) ఎందుకు కాపాడుతోంది? వీరి మధ్య ఉన్న ఈ అపవిత్ర బంధం ఏమిటి?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.




### ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా

## వైరస్ కలకలం

- దేశ రాజధాని ఢిల్లీలో హెచ్3ఎన్2 వైరస్ కేసులు
- పెరుగుతున్న కేసులతో ఆసుపత్రులకు పెరుగుతున్న రోగుల తాకిడి
- ఇది ఇన్ ఫ్లుయెంజా-ఏ రకానికి చెందిన వైరస్
- జ్వరం, దగ్గు, గొంతు నొప్పి ప్రధాన లక్షణాలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్14,(నిజం చెప్తుతాం)**
దేశ రాజధాని ఢిల్లీలో హెచ్3ఎన్2 ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం సృష్టిస్తోంది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో ఆసుపత్రులు, క్లినిక్‌లు రోగులతో నిండిపోతున్నాయి. ముఖ్యంగా శీతాకాలం కావడంతో ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కీలక హెచ్చరికలు జారీ చేశారు.

### భారతరత్న భూపేన్ హజారికాను

## కాంగ్రెస్ అవమానించింది

### అసోం పర్యటనలో కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధాని

- దర్రాంగ్ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన
- మెడికల్ కాలేజీ, రింగ్ రోడ్డు, వంతెన నిర్మాణ పనులకు శ్రీకారం
- నుమాలిగఢ్‌లో బయో-ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న మోదీ
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**సెప్టెంబర్14,(నిజం చెప్తుతాం)**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రముఖ గాయకుడు, భారతరత్న భూపేన్ హజారికాను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా అవమానించిందని, ఈశాన్య రాష్ట్రాల ప్రజల మనోభావాలను దెబ్బతీయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భూపేన్ హజారికాకు భారతరత్న ప్రకటించిన రోజు, 'పాటలు పాడేవారికి, డ్యాన్సులు చేసేవారికా మోదీ భారతరత్న ఇచ్చేది?' అని నాటి కాంగ్రెస్ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా బాధించాయి" అని తెలిపారు.

### భద్రాచలంలో స్నానఘట్టాల వద్ద హడలెత్తించిన

## కొండచిలువ

- భద్రాచలం గోదావరి స్నానఘట్టాల వద్ద భారీ కొండచిలువ కలకలం
- ఓ దుకాణంలో పామును చూసి భయాందోళనకు గురైన స్థానికులు
- దాడి చేస్తుందనే భయంతో కొండచిలువను చంపేసిన జనం



**సెప్టెంబర్14,(నిజం చెప్తుతాం)**
పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో ఆదివారం ఉదయం తీవ్ర కలకలం రేగింది. గోదావరి నది స్నానఘట్టాల సమీపంలోని దుకాణాల వద్ద కొండచిలువ కనిపించడంతో స్థానిక వ్యాపారులు, భక్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భయాందోళనకు గురైన స్థానికులు ఆ కొండచిలువను చంపేశారు.



## మెట్రో రైలు నడపలేం..

- భారీ నష్టాల వల్ల హైదరాబాద్ మెట్రో నిర్వహణ కష్టమన్న ఎల్ అండ్ టీ
- తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన నిర్మాణ సంస్థ
- నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే యోచన

**హైదరాబాద్,సెప్టెంబర్14,(నిజం చెప్తుతాం)**
భాగ్యనగరానికి మణిహారంగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణపై ఎల్ అండ్ టీ సంస్థ సంచలన వ్యాఖ్యలు చేసింది. వరుస నష్టాల కారణంగా మెట్రోను ఇకపై నడపడం తమ వల్ల కాదని, నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు తమ ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి జైదీప్‌కు ఎల్ అండ్ టీ ఉన్నతాధికారులు లేఖ రాశారు.

### కాలేజీల బంద్‌కు

## రంగం సిద్ధం

### ఫీజు బకాయిలపై చేతులెత్తేసిన ప్రభుత్వం..

- ఖజానాలో పైసా కూడా లేదని తేల్చిచెప్పిన డిప్యూటీ సీఎం భట్టి
- జీతాలు, సంక్షేమ పథకాలకే నిధులు సరిపోతున్నాయని వ్యాఖ్య



**హైదరాబాద్,సెప్టెంబర్14,(నిజం చెప్తుతాం)**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలంటూ ఆందోళన బాట పట్టిన ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఊహించని సమాధానం ఎదురైంది. ప్రభుత్వ ఖజానా పూర్తిగా ఖాళీగా ఉందని, బకాయిలు చెల్లించేందుకు ఒక్క పైసా కూడా లేదని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు.



### ఆటో డ్రైవర్లకు ఏపీ సర్కార్

## గుడ్ న్యూస్

- అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర సాయం పంపిణి
- మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం

**అమరావతి,సెప్టెంబర్14,(నిజం చెప్తుతాం)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆటో, క్యాబ్ డ్రైవర్లకు శుభవార్త తెలిపింది. అక్టోబర్ 1వ తేదీన పంపిణీ చేయనున్న వాహన మిత్ర సాయానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేయనుంది.


### అమరావతిలో తెలుగు వైభవంగా

## ఎన్టీఆర్ స్మృతివనం

**అమరావతి,సెప్టెంబర్14, (నిజం చెప్తుతాం)**



తెలుగువారి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం కలగలిపి తెలుగు వైభవంగా అమరావతిలో నిర్మించే ఎన్టీఆర్ స్మృతివనం ప్రాజెక్టును చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, భాష, సాహిత్యం, కళలు, ప్రాచీన చరిత్ర తదితర అంశాలకు పెద్దపీట వేస్తూ దీనిని చేపట్టాలని సూచించారు.



## నెల్లూరులో దారుణం

**సెప్టెంబర్14,(నిజం చెప్తుతాం)**
నెల్లూరు నగరంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ప్రేమ వ్యవహారం దారుణంగా ముగిసింది. బుచ్చిరెడ్డిపాళెం మండలానికి చెందిన మైథిలీప్రియ అనే యువతి, తన పూర్వ ప్రియుడి చేతిలో కత్తిపోటుకు గురై మరణించింది.

# వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర..

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 14: భూపాలపల్లి కేంద్రంలోని మిలీనియం క్వార్టర్స్ వెనక వైపు ఉన్న సింగరేణి కొత్త నర్సరీ మైదానంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి భూపాలపల్లి ఏరియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఆదివారం ఉదయం ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొక్క నాటి నీరు పోశారు. అనంతరం ప్రకృతి ప్రేమికుడైన సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం 370 మొక్కలను ఏకబికిన నాటారు. ఈ సందర్భంగా బలరాం ని ఎమ్మెల్యే అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే సూచించారు.



ఇప్పటివరకు 20వేల కు పైగా మొక్కలు నాటిన తొలి సివిల్ సర్వీసెస్ ఆఫీసర్గా సింగరేణి సీ అండ్ ఎండి బలరాం రికార్డ్ సృష్టించారు.

# ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న మనాలి ఠాకూర్

రామగుండం సెప్టెంబర్ 14, (నిజం న్యూస్)రామగుండము శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని, 31వ,డివిజన్ ఎల్బీ నగర్ ప్రాంతాన్ని సందర్శించారు.స్థానిక ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇళ్ల సమస్యలు,కాల్వల సమస్యలు,వీధి దీపాలు,తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులపై ప్రజలతో విపులంగా చర్చించారు. అలాగే,ఈ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారికి వివరించి,త్వరలో పూర్తి కానున్న పనులపై అవగాహన కల్పించారు.ప్రజల అభ్యర్థనలపై తక్షణమే స్పందిస్తూ..సమస్యలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కల్పిస్తానని



హామీ ఇచ్చారు.ప్రజలతో ఆత్మీయంగా మమేకమైన శ్రీమతి మనాలి ఠాకూర్. రామగుండం అభివృద్ధే మా లక్ష్యం..ప్రజల సమస్యల పరిష్కారమే మా ధ్యేయం అని తెలియజేశారు.

# విద్యార్థులు సామాజిక చైతన్యంతో కలిగి ఉండాలి

**- ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూప రాణి**
**- లీడ్ లైబ్రరీ మరియు పాఖాల కవుల నిర్వహణలో 'అల్లిక' పుస్తక పరిచయ సభ విజయవంతం...**





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 14(నిజం న్యూస్)లీడ్ లైబ్రరీ మరియు పాఖాల కవులు సంయుక్తంగా నిర్వహించిన ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూప రాణి గారి కవితా సంపుటి 'అల్లిక' పుస్తక పరిచయ సభ ప్రముఖ కవి కాసుల రవికుమార్ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించబడింది. నర్సంపేటలోని స్థానిక విజ్డమ్ పాఠశాలలో నిర్వహించిన ఈ సమావేశానికి నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూప రాణి గారు ముఖ్యఅతిథిగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఉండాలని సాహిత్యం ప్రజల వైపు ఉండాలని, విద్యార్థులు చిన్నతనం నుండే సామాజిక దృక్పథాన్ని కలిగి ఉండాలని చైతన్యవంతమైన సమాజాన్ని రూపుదిద్దడంలో ప్రతి వ్యక్తి తనవంతు భాగస్వామ్యం కలిగి ఉండాలని అన్నారు. తన కవితా సంపుటి అల్లిక పుస్తక పరిచయ సభను నర్సంపేటలో నిర్వహించినందుకు లీడ్ లైబ్రరీ మరియు పాఖాల కవులకు ధన్యవాదాలు తెలిపారు. మరొక ముఖ్య అతిథి విజ్డమ్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ జావేద్ మాట్లాడుతూ సమాజంలో కవుల పాత్రను, ప్రశ్నించే తత్వాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన తంగిరాల సోని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని వివిధ సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రముఖ విమర్శకులు బండారి రాజ్ కుమార్ పుస్తకాన్ని పరిచయం చేశారు. విమర్శకులు కవులు డా. తండా హరీష్ గౌడ్ మరియు కుంజ కళ్యాణి తమ ఆత్మీయ స్పందనను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఖాల కవులు పుచ్చ కుమారస్వామి, శిల్ప జగదీష్, ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు నరసింహ, రాములు, సుభాని, రాపాక శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు తదితర సాహితీ మిత్రులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ కార్యక్రమంలో.. పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు





రామగుండం సెప్టెంబర్ 14, (నిజం న్యూస్) రైతుల నేస్తం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.రామగుండం ప్రాంత రైతులకి ఇబ్బంది లేకుండా..వారికి తోడుగా ఉంటా.పాలకుర్తి మండలం పాలకుర్తి మండలంలో..రైతుల కోసం యూరియా పంపిణీని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పర్యవేక్షించారు.ఆదివారం రోజు,మండలంలోని కొత్తపల్లి,రామారావుపల్లి, తక్కలపల్లి గ్రామాల రైతులతో సమావేశమై, వారి సమస్యలను తెలుసుకొని,యూరియా పంపిణీ ప్రక్రియను సమీక్షించారు.ఈ సందర్భంగా.. రైతులకు 120 నానో యూరియా బాటిల్స్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా..పంపిణీ చేశారు.ఇప్పటి వరకు పాలకుర్తి మండలంలోని, రైతులకు మొత్తం 1120 ఎం టి (24,800 బ్యాగులు) యూరియా పంపిణీ జరిగినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రైతుల సౌకర్యార్థం యూరియా పంపిణీకి నాలుగు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయిఅయితే..రైతులు అధిక సంఖ్యలో రావడంతో రద్దీ దృష్టిలో ఉంచుకుని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా,చూడాలన్న ఉద్దేశంతో అదనంగా రెండు రైతు వేదికల ద్వారా కూడా, యూరయా పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రతి రోజు 1 నుండి,2 కేంద్రాల ద్వారా నిరంతరాయంగా యూరియా పంపిణీ జరుగుతోందని,ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారి బండి ప్రమోద్ కుమార్ వివరించారు.ఈ సందర్భంగా..కొత్తపల్లి, రామారావుపల్లి, తక్కలపల్లి గ్రామాల రైతులు యూరియా సరఫరాపై సంతృప్తి వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

# తొర్రూరు ఎలక్ట్రీషన్ యూనియన్ ఎన్నిక

అధ్యక్షులు నిమ్మల యాకన్న గౌడ్ తోరూర్ టౌన్ సెప్టెంబర్ 14(నిజం చెపుతాం)
 తొర్రూర్ మండల ఎలక్ట్రీషన్ నూతన అధ్యక్షునిగానూతన నిమ్మల యాకన్న గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గురువారం తొర్రూరు పట్టణంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు గట్టు కమలాకర్ అధ్యక్షులుగా నిమ్మల యాకన్నప్రధాన కార్యదర్శి పాతూరి రాంరెడ్డి కోశాధికారి వల్లపు శ్రీనివాస్ఉపాధ్యక్షులుగా



కనుకుంట్ల నరసింహ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎలక్ట్రీషన్ ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం గుర్తించాలని వారు సూచించారు మరియు తనని ఎన్నుకున్న ఎలక్ట్రీషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం, ఎమ్మెల్యే జీఎస్సా



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 14: భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆదివారం సింగరేణి సి అండ్ ఎండి బలరాం మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నాయకులు అతిథులకు వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వాగతం పలికారు. బాలాలయంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు స్వామివారి తీర్థ ప్రసాదాలను అతిథులకు అందజేశారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న గర్భగుడి పునరుద్ధరణ పనులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి సి అండ్ బలరాం మీడియాతో మాట్లాడుతూ.. మొదటిసారి కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భూపాలపల్లి వచ్చిన నన్ను (సింగరేణి సీ అండ్ ఎండీ) ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయానికి రావాలని ఆహ్వానించడంతో స్వామి వారి దర్శనానికి వచ్చినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులకు సింగరేణి సీ ఎస్ ఆర్ నిధులు కావాలని ఎమ్మెల్యే కోరారని, అట్టి నిధులు త్వరలోనే ఇస్తామని ఈ సందర్భంగా సీ అండ్ ఎండీ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు, అందులో భాగంగా కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయం పునరుద్ధరణ అభివృద్ధి పనులకు రూ.12 కోట్లతో వివిధ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వాటి అన్ని పనులు కూడా రెండు మూడు నెలల్లో పూర్తి అయితే ఆలయ పునః ప్రారంభ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులకు సింగరేణి సీఎస్ఆర్ నిధులు అడగ్గానే ఇస్తున్నట్లు తెలిపిన సింగరేణి సంస్థ సీ అండ్ ఎండీ బలరాం కు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆలయ చైర్మన్, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రటిక్ రివల్యూ షనరి విలీనం.





**- ప్రతిఘటనా పోరాటాలను కలసి కొనసాగిద్దాం..**

బయ్యారం:సెప్టెంబర్. 14.(నిజం చెపుతాం)రెండు విప్లవ సంస్థల విలీనం సందర్భంగా బయ్యారంలో జరిగిన ప్రెస్ మీట్ లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రటిక్ రెవల్యూషనరీ తెలంగాణ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కే.అనంత రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ.. భారత దేశంలో అనేక అసమానతలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఆకలి, పేదరికం, నిరుద్యోగం తాండవిస్తుంది. దేశంలో 140 కోట్లకు పైగా ప్రజలు జీవిస్తున్నారు. భారత దేశం ఒక విభిన్నమైనటువంటి దేశం. దేశంలో అనేక మతాలు, కులాలు, సాంప్రదాయాలు, భాషలు, సంస్కృతులు కలిగి ఉన్నాయి. భారతదేశంలో నూటికి 70% పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశ పాలకులు ప్రజలపై కొనసాగిస్తున్న నిరంకుశ పాలన, దమనకాండకి వ్యతిరేకంగా అనేక ప్రజా పోరాటాలు ముందుకు వచ్చాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నగ్జల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ, ప్రతిఘటన పోరాటాలు ఇలా అనేక ఉద్యమాలు వచ్చాయి. ప్రధానంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలల్లో గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో విప్లవ కారుల నాయకత్వంలో అనేక ఉద్యమాలు అధిక వడ్డీలు, ఖండ మానిలకు, వ్యతిరేకంగా పాలేర్ల సమస్యలు, వెట్టి చాకిరిని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు వచ్చాయి. ఏజెన్సీ ప్రాంతం ముఖ్యంగా గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలను, ఇతర పేదలను సమీకరించి 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములను కొట్టించి ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర విప్లవకారులకు ఉన్నది. భూస్వాములకు, పెత్తందారులకు, వ్యతిరేకంగా వెట్టి చాకిరి నిర్మూలన అరికట్టి భూస్వాముల, ప్రభుత్వ భూములను, ప్రజలకు పంచిపెట్టడం జరిగింది. ఈ పోరాట కాలంలో అనేకమంది. విప్లవకారులు అమరత్వం పొందారు. ప్రజలపై పాలకులు, పాలకవర్గ సాయుధ బలగాలు అనేక దాడులకు పాల్పడుతున్న క్రమంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడాల్సిన విప్లవకారులు కొందరు పార్లమెంటరీ పంథా వైపు ప్రయాణం చేయాలని రివిజనిస్టు, మితవాద ఆలోచనలతో ప్రతిఘటన పోరాటాలకు తిలోదకాలు ఇచ్చారు అని వారు అన్నారు. ఈ రెండు విప్లవ సంస్థలు ఒకే విప్లవ సంస్థగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీగా కొనసాగాలని, నిరంతరం ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం, ఉద్యమించాలని నిర్ణయించుకొని విలీనం కావడం జరిగింది. దేశంలో పాలకులు కొనసాగిస్తున్న అక్రమాలకు, దౌర్జన్యాలకు, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రతిఘటన పోరాటాలు సాగించాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే నిజమైన విప్లవకారులు ఐక్యం కావాల్సిన అవసరం, ఆవశ్యకత ఉన్నది అని వారు అన్నారు. ఈ విలీనం సందర్భంగా 2025 సెప్టెంబర్ 24న బయ్యారం లో జరిగే. రెండు విప్లవ సంస్థల విలీన సభలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పోమ్మయ్య. కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోత్ ఊక్లా. ఖమ్మం జిల్లా కార్యదర్శి పోలూరి శ్రీనివాస్.ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మదార్. ఏఐకేఎంఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బాణాల వెంకట్ రెడ్డి. ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రాంసింగ్. పి వై ఎల్ రాష్ట్ర నాయకులు గొగ్గేల పాపారావు. ఏఐకేఎంఎస్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ రాంచంద్రు. ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కె భాస్కర్ రెడ్డి. జాటోత్ బిక్షపతి.హెచ్చు యాకయ్య. కొదుమూరి వీరభద్రం. పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకులు అరేం కోటమ్మ. ఎస్ కవిత. పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్. పి వై ఎల్ జిల్లా నాయకులు దారవత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదమరిస్తే అంతే ప్రమాదకరంగా కరెంట్ తీగలు

తొర్రూరు టౌన్ సెప్టెంబర్14(నిజం చెపుతాం ) తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోగల 9వ వార్డు భగత్ నగర్ లో కరెంటు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎలక్ట్రికల్ సిబ్బందికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా దీన్ని పట్టించుకునే దాఖలాలు లేవు. గోశాలలో ఉన్నటువంటి గోవులకు వాహనాల ద్వారా( గడ్డి ) పశుగ్రాసం ఈదారి గుండానే వెళ్తున్న క్రమంలో



కరెంటు తీగలు ఈ యొక్క వాహనాలకు తగిలేంతగా ఉన్నాయి.దయచేసి మున్సిపల్ కమిషనర్ గారు స్పందించి విద్యుత్ శాఖ వారితో సంప్రదించి ఈ భగత్ నగర్ లోని కరెంటు స్తంబాలను ఎత్తు పెంచి వైర్లు తగలకుండా సరి చేయవలసిందిగా ఈ కాలనీ వాసులు నిమ్మల శేఖర్,సోమ హరిప్రసాద్, గాడిపెల్లి కృష్ణ ప్రసాద్, గుమ్మడవెల్లి శ్రీనివాస్,విజయ్ కుమార్,కోరుతున్నారు.

# 54వ వారం విజయవంతంగా కొనసాగిన ఉచిత భోజన కార్యక్రమం

నవాబ్ పేట సెప్టెంబర్ 13, (నిజం చెపుతాం) ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుండి మరియు తండాల నుండి దాదాపు 70 గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు జెకె కుటుంబ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసింది.



# ఆన్నీ దానలకన్నా అన్నదానం మిన్న

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్,14 (నిజం న్యూస్) ఈరోజు మహబూబాబాద్ జిల్లా హెఫక్వార్టర్స్ లోని స్థానిక బి.సి. కాలానికి చెందిన సామజిక వేత్త గ్లోబల్ పీస్ ఫౌండేషన్ జాతీయ ఉపాధ్యక్షులు రూపురెడ్డి నవీన్ రెడ్డి ముద్దుల కుమార్తె రూపురెడ్డి మాన్విక రెడ్డి జన్మ దినాన్ని పురష్కరించుకొని మహబూబాబాద్ లోని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో అన్నదానం చేసిన



రూపురెడ్డి నవీన్ రెడ్డి మరియు అయన మిత్రబంధం రూపురెడ్డి నవీన్ రెడ్డి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రార్థించే పెదల కన్నా సహాయం చేసే చేతులే మిన్ అనే నినాదంతో మహబూబాబాద్ లోని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో నిరుపేదలకు అనాధలకు, యాచాకులకు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు ఆహారం మరియు పండ్లు పంపిణీ చేశారు ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే సమాజం మనుగడ సాధిస్తుందన్నారు ఈ యొక్క కార్యక్రమంలో గ్లోబల్ పీస్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు భూక్యా బాలు నాయక్ ప్రత్యేక ఆతినిధిగా పాల్గొని రూపురెడ్డి నవీన్ రెడ్డి గత ఇరవై సంవత్సరాలు తన వంతుగా పేదలకు సహాయ సహకారాలు చేస్తూ తన ఆమూల్యమైన సమయాన్ని సేవరంగానికి వెచ్చిస్తునందుకు వారిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారుఈ యొక్క కార్యక్రమంలో రూపురెడ్డి స్రవంతి రెడ్డి, గుగులోత్ వేణు గోపాల్ , అనుముల సాయి కుమార్, భూక్యా భరత్ నాయక్, రూపురెడ్డి మాన్విక్ రెడ్డి, వల్లభనేని యాదగిరి రావు, బంటి, యాకేష్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.నా

# నర్సంపేట డివిజన్ లంబాడి జె ఏ సి నూతన కమిటీ అధ్యక్షులుగా బానోత్ లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవం

నర్సంపేట నియోజకవర్గం 14 సెప్టెంబర్ 2025(నిజం చెపుతాం న్యూస్):నర్సంపేట డివిజన్ లంబాడి జె ఏ సి నూతన కమిటీ అధ్యక్షులుగా బానోత్ లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బానోతు లక్ష్మణ్ మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా రాగా ద్వేషాలు లేకుండా మంచి మనసుతో లంబాడి జాతి బిడ్డలకు అన్యాయం జరుగుతున్న విషయాలపై ప్రసంగించే ఈ నర్సంపేట డివిజన్లో ఉండబడినటువంటి లంబాడి సోదరులందరూ మేధావులు కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ ఈ యొక్క చేపట్టే ఉద్యమానికి మేము చేయూతనిచ్చి ఉద్యమాన్ని బలపరచాలని అందరం కలిసికట్టుగా పిడుగులు బిగించి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అజ్మేరా శంకర్ నాయక్, భూక్య సమ్మయ్య, భూక్య గోపాల్ నాయక్,భూక్యా మత్రు, జాతి గాయకుడు బోడ కిషన్, దారావత్ కిషన్, భూక్య వెంకన్న,లావుడియా తిరుపతి



నాయక్,కొర్ర శోభన్, వంకుడోతూ స్వామ్య, భూక్య ప్రజకుమార్,జీవన్, రామ బాయ్, బానోత్ సునీత,భూక్య భద్రు, బోడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.అందుకు గాను భూక్య వెంకన్న నూతన జేఏసీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు.నా

# తల్లి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వల్ల కొడుకు ప్రాణం తీసిన తండ్రి

జడ్చర్ల సెప్టెంబర్ 13, (నిజం చెపుతాం) రోజు తాగొచ్చి వేధిస్తున్నాడని కొడుకును తండ్రి కర్రతో కొట్టి చంపిన ఘటన ఇవాళ మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో జరిగింది. జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన పాలమూరు నాగయ్య, లక్ష్మి దంపతులు కొడుకు శ్రీధర్ యాదవ్ (28)తో కలిసి పట్ట ణ శివారులోని మన్నన్దాబా వెనుక ఇల్లు నిర్మిం చుకొని ఉంటున్నారు. శ్రీధర్యాదవ్



తాగుడుకు బానిసై నిత్యం తల్లిదండ్రులను వేధిస్తున్నాడు. కొడుకు పైషాచికత్వానికి విసిగి పోయిన తండ్రి అతడిని చంపుతానంటూ భార్యతో చెప్పగా ఆమె వారించింది. నిన్నరాత్రి శ్రీధర్యాదవ్ మళ్లీ తాగి ఇంటికి వచ్చాడు. దాంతో ఇక కొడుకును చంపే యాలని నాగయ్యనిర్ణయించుకున్నాడు. అర్ధరా త్రి ఇంట్లో కొడుకు పడుకున్న సమయంలో అతడి తలపై కర్రతో గట్టిగా కొట్టాడు. దాంతో శ్రీధర్ తలపగిలి అక్కడి కక్కడే మృతి చెందాడు. తర్వాత శ్రీధర్ మృతదేహాన్ని తమ ఇంటి సమీపంలో గల పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వద్ద పడేసిన అనంతరం పోలీస్ స్టేషన్కు వెళ్లి లొంగిపోయాడు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పోటీలకు ఎంపిక అయిన ఉద్యోగులను సన్మానించిన బీసీ సమాజ్..

జడ్చర్ల సెప్టెంబర్ 14, (నిజం చెపుతాం) ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ బాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎంపీడీవో ఆఫీస్ భూత్పూర్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బాలరాజుని అదేవిధంగా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఫుట్ బాల్ పోటీలకు వ్యవసాయ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పి. శశిధర్ రెడ్డిని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ వాకింగ్ మిత్ర బృందంతోపాటు బ్యాడ్మింటన్ క్రీడాకారులతో కలిసి క్రిస్టియన్ పల్లి ఎం.వి. ఎస్ డిగ్రీ కాలేజ్ లోని ఇండోర్ స్టేడియంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తూ, సమాంతరంగా మీరు క్రీడల పట్ల చూపెడుతున్న స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని, మీరు ఎంచుకున్న క్రీడల్లో జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రవి, టీచర్



శ్రీకాంత్,హర్ష, సోమేశ్వరరెడ్డి, ఎం వి ఎస్ కళాశాల వాకింగ్ బృందం భగవంతు, వెంకటయ్య, చెన్నారెడ్డి, బాలరాజు, రఘు, నరసింహ, సాయి శంకర్, చిన్న రఘు తదితరులు పాల్గొన్నారు...

# తెల్లం వెంకట్రావు సోయం బాబురాలను కాంగ్రెస్ పార్టీ తక్షణమే సస్పెండ్ చేయాలి

**- ఎల్ హెచ్ పి ఎస్ ఏక్ మాత్రో,**
**- మంగీలాల్ నాయక్ అధ్యక్షులు డిమాండ్.**

మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 14, నిజం న్యూస్: – తెల్లం వెంకటరావు, సోయం బాబురావు, కాంగ్రెస్ పార్టీ వీరిని పార్టీ తరపున తక్షణమే సస్పెండ్ చేయాలని రాష్ట్ర ఎల్ హెచ్ పి ఎస్ ఏకుమత్రో లంబాడ గిరిజన సంఘం సంబంధించిన అధ్యక్షులు గార్ల మండల నివాసి వాంకుడోత్ మంగీలాల్ అన్నారు. ఆదివాసి లంబాడి సామాజిక వర్గం అన్నదమ్ములకు కలిసి మెలిసి ఉంటున్న వీరి మధ్య న సొంత స్వలాభం కోసం, వ్యాపారాల కోసం, రాజకీయ ఎత్తుగడల భాగంగా గిరిజనుల మధ్యన గొడవలు సృష్టిస్తున్నారని మం జిల్లాల నాయక్ అన్నారు. ఎస్టీ జాబితాల నుంచి లంబాడి నుంచి తీయాలని




హైకోర్టులో వేశారు. మరల హైకోర్టు నుండి సుప్రీంకోర్టులో వెళ్లారు. వీరి పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని ఎల్హెచ్పిఎస్ఏక్ మత్రో రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ మంగీలాల్ నాయక్, కొత్తగూడెంలో లంబాడి ఆత్మ గౌరవం సభకు వెళ్తూ డిమాండ్ చేశారు.

# ఏం యాంకయ్య కు సన్మానం చేసిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులుడాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్

తొర్రూరు సెప్టెంబర్ 14(నిజం చెప్పుతాం) తొర్రూరు డివిజన్ మహబూబాద్ జిల్లా స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన సమావేశంలో ఇటీవల ప్రభుత్వం ఉద్యోగుల ప్రమోషన్లలో తొర్రూరు డివిజన్ కు చెందిన మంగళపల్లి యాకయ్యకు ప్రధాన ఉపాధ్యాయునిగా ప్రమోషన్ వచ్చింది. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల సంఘం తొర్రూరు డివిజన్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ మంగళపల్లి యాకయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయితో నోటిని తీపి చేశారు. ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ మా ప్రాంతానికి చెందిన యాకేయకు ప్రధాన ఉపాధ్యాయునిగా ప్రమోషన్ లభించడం మా ప్రాంతానికి మొదటి వ్యక్తి అని ఈ ప్రాంతానికి గర్వకారణం అని అన్నారు ఎంతో కష్టపడి చదువుకొని పేదరికంలో పుట్టిపెరిగి కష్టపడి చదువుకొని ఉపాధ్యాయుని విద్యను అభ్యసించి ఉపాధ్యాయునిగా ఉద్యోగాన్ని పొంది ఆ తర్వాత అతని సేవకు ప్రధాన ఉపాధ్యాయులుగా ప్రమోషన్ లభించడం గర్వకారణమని అన్నారు అంతే కాకుండా అతను ఇంకా విద్యార్థిని విద్యార్థులకు మీ స్వార్థమైనటువంటి సేవలను అందిస్తూ ఉన్నతమైనటువంటి బిరుదులను మరియు అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు ఇలాంటి వ్యక్తులు సమాజానికి మరియు ఈ ప్రాంత ప్రజలకు పూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఎవరి బాధ్యతను వారు నిర్వర్తిస్తూ సమాజానికి వారికి తోచిన విధంగా నిస్వార్థమైనటువంటి సేవను అందించి ఆదర్శమైన ఆదర్శవంతమైన



సమాజాన్ని నిర్మించాలని అన్నారు, ప్రమోషన్ అందుకున్న మంగళపల్లి యాంకయ్య మాట్లాడుతూ, మానవ హక్కుల సంఘం మరియు మా తోటి స్నేహితులు బంధువులు అందరూ కలిసి నన్ను సన్మానించడం సంతోషంగా ఉందని అన్నారు మరియు ఈ యొక్క ప్రమేషన్ నాకు మరింత బాధ్యతలను పెంచడం కాకుండా ఆ యొక్క బాధ్యతను గుర్తు చేసిందని అన్నారు ఇప్పటినుండి నిస్వార్థమైనటువంటి సేవలను అందిస్తారని సమాజానికి నా వంతుగా నేను ఎంతో కొంత సేవను చేసి నా యొక్క జీవితాన్ని స్వార్థకతం చేసుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు పల్లెల రమేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య ,గొల్లపెల్లి మహేష్, రాంబాబు, టీచర్ యాకయ్య, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గాదె కృష్ణ . వీరస్వామి,మంగళ పెల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్**

– తొర్రూరు సెప్టెంబర్ 14(నిజం చెప్పుతాం)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందని, తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆదివారం తొర్రూరు మండలంలో గుర్తూరు, అమ్మపురం, గ్రామాలలో అమరవీరుల స్తూపాల కు పుష్పాంజలి ఘటించి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ వారోత్సవాలను సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ, భూస్వాములు, రజాకార్ల వెట్టిచాకిరీ నీ ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యం తో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మకమైన దని అన్నారు. నాటి పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పోరాటం ద్వారా 3 వేల గ్రామ ల లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయి అని వారు తెలిపారు.ఆ పోరాటంలో,దొడ్డి కొమరయ్య షోయబుల్లాఖాన్, పి.సుందరయ్య,ముగ్ధుమ్ మోహిఇుద్దీన్, మల్లు స్వరాజ్యం లాంటి వారు వీరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక,కులవివక్ష కు వ్యతిరేకంగా ఆ పోరాటం నేర్పిన అనుభవాలతో నేటి ప్రజలు దేశ సంపదలో సమాన వాటా కొరకు కుల,మతాలకు అతీతంగా,కేంద్ర రాష్ట్ర పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాడాలని సూచించారు. ఆనాటి పోరాటం తో ఏమాత్రం సంబంధం లేని నేటి బిజేపీ, ఆర్ ఎస్ ఎస్ సంస్థలు ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా



చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 వతేదీ వరకు వాడవాడలా ఈ వాస్తవాలు చెప్పాలని,ఆనాటి సామాన్య ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఈ నాటి యువతకు తెలియజెప్పాలని కోరారు. నాటి పోరాట ఫలితంగానే తెలంగాణలో ఇప్పటికి అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు. కేంద్రంలో బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం నాటి చరిత్రను వక్రీకరిస్తూ రెండు సినిమాలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి ఎలక్షన్లలో ఓటర్లను దండుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 చరిత్రలో ఏం జరిగింది దాని ప్రాధాన్యత ఏమిటి ఎందుకు ఇంత వివాదాస్పదమవుతుందో ఇవన్నీ లోతుగా పరిశీలించాలని బిజెపి ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎండగడుతూనే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 కు వారసులు కమ్యూనిస్టులేనని సాయుధ పోరాటం లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని ఆ నెరవేర్చే బాధ్యత ఈ తరం పై ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల నాయకులు , డోనక దర్గయ్య, మర్కా సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, ఉమగాని యాకయ్య, కొత్త వెంకట్రెడ్డి, కొమ్మనబోయిన యాకయ్య, పున్నం సారయ్య, దొమ్మటి సోమయ్య, ఎండి మై పాషా, మార్క సుధాకర్ , యాసారపు వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరం

**- పసర ఎస్సై అచ్చ కమలాకర్.**

గోవిందరావుపేట ప్రతినిధి సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం) గోవిందరావుపేట మండల మరియు పరిసర గ్రామాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం తగదు అని అలా సేవించిన వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పసర ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు.ఎస్సై మాట్లాడుతూ గోవిందరావుపేట మండలంలోని గ్రామాలలో ప్రధాన రహదారుల మీద బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ, సేవించిన మద్యం



సీసాలను వాటిని రోడ్లపై పగలగొడుతూ వికృత చేష్టలు చేయకూడదని, రహదారిపై వెళ్తున్న వారిని మద్యం సేవించి భయభ్రాంతులకు గురి చేయరాదని అన్నారు. ప్రతిరోజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో పలు రహదారుల మీద పోలీస్ పెట్రోలింగ్ నడుస్తుందని పెట్రోలింగ్ సమయంలో తాగి పట్టుబడిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ కనబడిన తగు చట్టపరమైన చర్యలు మరియు కేసులు నమోదు చేయబడతాయని పసర ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు.

# మరణించిన రైతు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 14 నిజం చెబుతాం గూడూరమండలం అపరాజ్ పల్లి క్రాస్ రోడ్ నేషనల్ హైవే రోడ్డు పై రోడ్డు ప్రమాదంలో మరణించిన రైతు బానోతు లాలియా మరియు తీవ్రంగా గాయపడ్డ ధరావత్ వీరన్న ఈరోజు ఉదయాన్నే బొద్దుగొండ రైతువేదికలో యూరియా టోకెన్ల కోసం వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది ఈ దుర్ఘటనకు కారణం రాష్ట్ర ప్రభుత్వమే వహించాలి స్థానిక ఎమ్మెల్యే ఎంపీ స్పందించి వారి కుటుంబాలకు ఎక్స్గ్రేషియా మరణించిన వారికి 20 లక్షలు ట్రీట్మెంట్ పొందుతున్న రైతుకు స్థానిక ఎమ్మెల్యే ఎంపీ సొంత ఖర్చులతో ట్రీట్మెంట్ ఇప్పించాలని రైతుల రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని గూడూరు మండల భారత రాష్ట్ర సమితిమండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ మాజీ



వైస్ ఎంపీపీ అరే వీరన్న మండల సీనియర్ నాయకులు వాంకుడోతు కటార్ సింగ్ బానోత్ రమేష్ నాయక్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య మండల కుమార్ చీదురు హరీష్ మాలోతు రాజారాం భానోత్ విజయకుమార్ దోమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## మీలాద్ కమిటీ అద్వర్యంలో ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబి

ఏటూరు నాగారం సెప్టెంబర్ 14(నిజం న్యూస్) ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఈద్ మీలాదన్ నభి సందర్భంగా ఆదివారం జామా మస్జిద్ ఈద్ మిలాదున్నబి మహ మ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మసీదులో నమాజ్ చదివి, యావత్ మానవాళి ప్రజల కొరకు ప్రార్ధ నలు చేశారు. ఈ సందర్భంగా జామియా మసీదు హాఫ్ రెహమాన్ మాట్లాడుతూ ....మహ్మద్ ప్రవక్త మార్గంలో నడవాలన్నారు. సమాజంలో ఎదుటి మనిషికి సహాయ పడటం ఒకరి ఆకలి తీర్చడం ప్రేమ పంచడం, మంచి మార్గంలో నడ వడం మొహమ్మద్ ప్రవక్త మార్గం ఆయన అడుగు జాడల్లో నడవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## జాతీయ మెగా లోక్ అదాలత్ లో 2,737 కేసుల పరిష్కారం

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం)జిల్లా పరిధిలోని వివిధ పోలీస్టేషన్లలో నమోదయి కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు 171,డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఎంవి యాక్ట్ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 514,ఈ పెట్టి కేసులు 2007,సైబర్ క్రైమ్ 45 కేసులలో 15,10,698 రూపాయలు బాధితుల అకౌంట్ కి రిఫండ్ చేయడం జరిగింది.సంబంధిత బాధితులకు సత్వర న్యాయం ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి వనపర్తి జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 2,737 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. కోర్టు కానిస్టేబుల్ ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్సై త్వరలో రివార్డ్స్ అందజేస్తామని ఎస్పీ తెలిపారు.

## బాల్య వివాహాలు చేసిన, చేయించిన,చట్ట ప్రకారం కఠిన చర్యలు

### - బాల్య వివాహాలు చేసిన, చేయించిన,చట్ట ప్రకారం కఠిన చర్యలుజిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం) బాల్యవివాహల ముప్పును అంతం చేసే లక్ష్యంలో అందరు భాగస్వామ్యం కావాలని బాల్య వివాహాలను ప్రోత్సహించడం, నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడేవారిపై తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..బాల్యానికి మూడుముళ్ల బంధం వద్దని బాల్య వివాహం చేసి బాలికల భవిష్యత్తును నాశనం చేయొద్దని, చదువుకోవాల్సిన వయస్సులో ఆడపిల్లలను పెళ్లి పీటలు ఎక్కించి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేస్తున్నారని, చదువుతోపాటు జీవిత పాఠాలు నేర్పకుండానే వివాహ బంధంలోకి నెట్టివేస్తున్నారని, ఆడపిల్లలను ఎప్పుడూ ఇంటికి భారం అనుకోవద్దని బాల్యవివాహాలు చేయవద్దని అన్నారు. 18 సంవత్సరాలు నిండని అమ్మాయిలు కుటుంబ బాధ్యతలు స్వీకరించే స్థితిలో కూడా ఉండరు, వారి శారీరకంగా బలంగా ఉండకపోవడం వల్ల దాంపత్య జీవితంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటారు.ఆ వయసులో మానసికంగా దృఢంగా ఉ ండకపోవడం వల్ల కుటుంబ బాధ్యతలు నిర్వహించలేరు. కాబట్టి మీ పిల్లల్ని చదివించి వారి సొంత కాళ్ళ మీద వారు నిలబడే వరకు ఆగి 18 సం తర్వాత మాత్రమే వారికి వివాహం చేయాలని. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు చోటుచేసుకోవడానికి వీల్లేదని, బాల్య వివాహాలకు బాధ్యులైన తల్లిదండ్రులు, బంధువులు, పూజారులు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో “గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ(వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ (ఎంసీపీసీ)” ఏర్పాటు చేసి అవగాహణ కల్పిస్తు “చైల్డ్ మ్యారేజ్ ప్రెవెన్షన్” సందర్భంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలల సంరక్షణకు 24 గంటలు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ ‘1098 అందుబాటులో ఉంటుందాన్నారు.బాలికలను, మహిళలను ప్రేమపేరుతో వేధిస్తే, కేసులు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఎస్పీ అన్నారు.

## జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా రేవల్లి మండలం గౌరీదేవి పల్లి గ్రామానికి చెందిన శివారెడ్డి, లక్ష్మి కీర్తిల కూతురు పుట్టినరోజు వేడుకలను ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ బంకెట్ హాల్లో నిర్వహించారు.ఈ పుట్టినరోజు కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారి హన్వికను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారి హన్విక తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులతో పాటు ఆయన ఫోటోలు దిగి కాసేపు సందడి చేశారు.పిల్లల జీవితాల్లో ఇలాంటి వేడుకలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని హన్విక పుట్టినరోజు నిర్వహించిన వారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే అభినందించారు.కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణరెడ్డి,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం) వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వనపర్తి పట్టణంలోని 7వ వార్డుకు చెందిన కురుమూర్తి హార్ట్ స్ట్రోక్ తో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసం వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం తాడిపర్తి లో తన మేనమామ వెంకట్రామ్ రెడ్డి అల్లుడు నాగేశ్వర్ రెడ్డి శనివారం సాయంకాలం మృతి చెందారు.ఈ క్రమంలో ఆదివారం ఎమ్మెల్యే మృతుడి నివాసం వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి వివరించారు.కుటుంబంలో ఎలాంటి ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకురావాలని భార్య కవిత తో పాటు కుమారులు పవన్ కుమార్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డిలకు ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య,వనపర్తి పట్టణ ఏడో వార్డు స్థానిక మాజీ కౌన్సిలర్ నక్క రాములు, గోపాల్పేట కాంగ్రెస్ పార్టీ సత్య శ్రీలా రెడ్డి, వాడల పర్వతాలు, లోకా రెడ్డి, మాజీ సర్పంచ్,శ్రీనివాసులు, సురేస్ గౌడ్ నాయకులు,లక్కాకుల సతీష్, వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు పాకనాటి కృష్ణయ్య,బి కృష్ణ, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్డాన్ అండ్ సెర్చ్: 48 ద్విచక్ర వాహనాలు సీజ్

### - సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ఐలు స్పెషల్ పార్టీ సిబ్బంది తో విస్తృత తనిఖీ
### - 48 ద్విచక్ర వాహనాలు 1ఆటో 2 కార్లు సీజ్: సీఐ శ్రీనివాస్



పిఠాపురం కాంసెన్సీ ( నిజం రిపోర్టర్ )సెప్టెంబర్ 14ఈరోజు అనగా 14.09.2025 తేదీ న కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాలనుసారం, కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఉత్తర్వులు ప్రకారం పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సర్కిల్ ఎస్సైలు వారి సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది, డ్రోన్ కెమెరా సహాయంతో ఈరోజు తెల్లవారుజామున గొల్లప్రోలు మండలం చందుర్తి గ్రామంలో కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించి పూర్తిగా గ్రామంలోని ఇల్లు అనుమానితులను, ద్విచక్ర మరియు కారును ఆటోలను తనిఖీ చేసి డాక్యుమెంట్ లేని వాహనాలను సీజ్ చేయడమైనది అదే విధంగా అనుమానించాలని తనిఖీ చేసి ఊర్లో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే వారి యొక్క వివరాలను పూర్తిగా తనిఖీ చేయడమైనది మరియు కొత్త వ్యక్తులు ఎవరొచ్చినా కూడా ప్రత్యేకతను పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాల్సిందిగా వారికి తెలియజేయడమైనది. ఈ విధంగా తనిఖీ చేయడం వల్ల ఈ గ్రామంలో 2 కార్లు, 1 ఆటో మరియు 48 బైకులు ఎటువంటి డాక్యుమెంట్ లేని వాహనాలను సీజ్ చేయడమైనది.

## ఇంటింటి సర్వే చేపట్టిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 14, (నిజం చెపుతాం)టిజిటిడబ్ల్యూ ఆర్డీసీ మహిళా డిగ్రీ కళాశాల, సిరిసిల్ల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7రోజుల ప్రత్యేక శిబిరం మూడవ రోజు కార్యక్రమంగా లక్ష్మీపూర్ గ్రామంలో ఇంటింటి సర్వే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, కుటుంబ సభ్యుల వివరాలు, విద్యా స్థాయిలు, జీవనోపాధి, ఆరోగ్య పరిస్థితులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు సేకరించారు. గ్రామస్తులు సర్వే పట్ల మంచి స్పందన కనబరిచారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాణి శ్రీ మాట్లాడుతూ, ఇలాంటి గ్రామ సర్వేలు వాలంటీర్లలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని గ్రామాభివృద్ధికి విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరం” అని పేర్కొన్నారు. వాలంటీర్ల చొరవను గ్రామ పెద్దలు, మహిళలు, స్థానిక ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.




## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

### - మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదు:
### - ప్రభుత్వం అమర వీరుల చరిత్రను ప్రజలకు తెలియ చెప్పాలి:
### -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ:





తంగళ్లపల్లి, సెప్టెంబర్ 14, (నిజం చెపుతాం) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈరోజు సిపియమ్ పార్టీ ఆధ్వర్యంలోరాజన్న సిరుసిల్లా జిల్లా తంగళ్ళపల్లి మండలంలో కామ్రేడ్ అమృత్ లాల్ శుక్లా, కామ్రేడ్ సింగిరెడ్డి భూపతి రెడ్డి గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి స్థూపాలకు ఘనంగా నివాళు లలు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ అమృత్ లాల్ శుక్లా తనయుడు శాంతి ప్రకాష్ శుక్లా, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం నైజాం నిరంకుషత్వ పాలనలో దొరలు, భూస్వాములు, పెత్తందారుల దోపిడీకి, అణచి వేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో మట్టి మనుషులు చేసిన మహోత్తర మైన పోరాటమే తెలంగాణ రైతంగ సాయుధ పోరాటమని అన్నారు. ఈ పోరాటంతో ఇసుమంతా సంబంధం లేని బీజేపీ సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవాన్ని, విమోచన, విద్రోహ దినోత్సవంగా జరుపుతూ హిందూ - ముస్లిం పోరాటంగా చిత్రీకరించి ప్రజలను ప్రక్కదారి పట్టించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్మృతి వనం ఏర్పాటు చేసి నాటి పోరాట చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ నాటి పోరాట చరిత్రను నేటి ప్రజానీకానికి తెలియ జేయడంలో భాగంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి పోరాట అమర వీరుల చిత్ర పటాలకు ఘనమైన నివాళులు అర్పించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, అభ్యుదయ వాదులు, ప్రజానీకం అందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వజి విమల, జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, సిపిఎం నాయకులు బెజుగం సురేష్ , మర్కంటి నర్సయ్య, కూచన శంకర్, అన్నల్దాస్ గంగాధర్, అక్కల శ్రీనివాస్, జెల్ల సదానందం, అవధూత హరిదాసు, కోడం వేణు, రాంనారాయణ, పోచమల్లు, సంపత్, నరేష్, నాగనాథ్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కడమంచి సాయికుమార్ ఎన్నిక..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో
సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం) శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర బి జె హెచ్ పి ఎస్ బేడ బుడగ జంగం జేఏసీ జాయింట్ యాక్షన్ కమిటీ యూత్ కమిటీనీ ఎన్నుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బి జె హెచ్ పి ఎస్ జాతీయ వ్యవస్థాపకులు గగనం మంతప్ప, జేఏసీ వైస్ చైర్మన్ బి జె హెచ్ ఆర్ ఎస్,వ్యవస్థాపకులు గగనం వెంకటస్వామి,బి జె హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పాటి శ్రీనివాస్,రాష్ట్ర కమిటీ అందరూ కలిసి తెలంగాణ రాష్ట్రంలో యూత్ కమిటీ ఎన్నిక వేయడం జరిగింది.



యూత్ అధ్యక్షులుగా
వాన రాశి శివ వర్మ,
ప్రధాన కార్యదర్శి బాణాల రాంబాబు, ఎల్.ఎల్.బి
ఉపాధ్యక్షులు సిరివాటి సురేష్,ఉపాధ్యక్షులు గగనం గణేష్,
వర్కింగ్ ప్రెసిడెంట్ కడమంచి సాయికుమార్
వర్కింగ్ ప్రెసిడెంట్ గగనం శివుడు,
వర్కింగ్ ప్రెసిడెంట్ గగనం ఓంకారం,సెక్రెటరీ ఈ బుద్ధిఎల్లయ్య
సాయ కార్యదర్శి గడ్డం తనీష్
కళ్లెం నరేష్
అశ్వ జమ్మన్న
కడమంచి ఆనంద్
కోశాధికారి రాసూరి శ్రీనివాస్,యూత్ కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రాష్ట్ర కబడ్డీ క్రీడలకు యాదాద్రి క్రీడాకారుల ఎంపిక





ఆలేరు సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం) ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం నాడు జరిగిన 35వ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జిల్లా సెలక్షన్లు యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.జిల్లా నలుమూలల నుండి వచ్చిన 190 మంది బాలబాలికలు ఈ క్రీడల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ ప్రారంభ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందనీ,చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ చాటుకోవాలి.నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాను అని పేర్కొన్నారు.అనంతరం పాల్గొన్న క్రీడాకారులను పేరుపేరునా పరిచయం చేసుకున్నారు.ఈ రోజు సెలక్షన్లలో ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్ పట్టణంలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమానికి అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్య అధ్యక్షత వహించగా,కోశాధికారి గంధ మల్ల కుమార్,సహాయక కార్యదర్శి సింగం విజయ్,గడసంతల మధుసూదన్,వెంకటరమణ, మాదాసు జోసెఫ్,మోత్కూరు యాదయ్య,పి.ఇ.టి లు శ్రీలత,పల్లె రమేష్ రెడ్డి,అచ్చిన సురేందర్,మరాటి లింగస్వామి,పూల చంద్రకుమార్,యాట సందీప్,బర్మా మనోహర్,ప్రతాప్,కరుణాకర్,రాకేష్, వెంకటేష్,పరుశరాములు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరపున మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్,సెప్టెంబర్14 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని కొయ్యలగూడెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1979-80 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు స్థానిక రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం అందరూ తమ కుటుంబ సభ్యులతో 45 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు.అందరి వయసు 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కలుసుకోవడం,ప్రతి ఒక్కరి బాగోగులు తెలుసుకొని,ఈ ఆత్మీయ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏ.జయపాల్ రెడ్డి,పి.ముత్యంరెడ్డి,ఎస్.సురేందర్, సహెచ్.భాస్కర్,సిహెచ్.గోవర్ధన్,కే.బిక్షపతి కే. శ్నివాసరెడ్డి,జి.న్వరరావ(అర్చన),జి.న్వరరావ కె.అనసూయ,పి.భూపాల్ రెడ్డి,కే.భగవంత్ రెడ్డి,బి. సత్తిరెడ్డి,యు.రాములు,కే.రామజం చారి,డి. రాజేశ్వరి,బి.గోపాల్,ఎన్.నత్తిరెడ్డి,జి.బుచ్చిరెడ్డి, పి.మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కారమే నిజమైన సంపద - బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి




ఆలేరు, సెప్టెంబర్ 14: (నిజం చెపుతాం) సంస్కారమే నిజమైన సంపద భాగవతం మానవాళిలో సంస్కారాన్ని పెంపొందించే అరుదైన గ్రంథం అని ప్రముఖ ప్రవచనకారులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి అన్నారు.కొలనుపాకలోని శ్రీ మాతా పితృ గోక్షేత్రం లో జరుగుతున్న భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞంలో ఆయన ప్రవచనం చేశారు.భాగవత సప్తాహంలో భాగంగా ఆదివారం హైదరాబాద్‌కు చెందిన బాలవిహార్-దేవీ గ్రూప్ వారు భగవద్గీత పారాయణం చేశారు.అదే విధంగా పులి సీతారామ శర్మ ఆధ్వర్యంలోని వేదపండితులు భాగవత మూలపారాయణం నిర్వహించారు.ఈ సందర్భంగా గోక్షేత్రం అధ్యక్షులు బిజుమళ్ల బిందుమాధవ శర్మ మాట్లాడుతూ ఆరోగ్యం కోసం మహాసౌర హోమం,వివాహం కోసం స్వయంవర పార్వతి హోమం నిర్వహించాం అని తెలిపారు.ా

# నిద్రావస్థలో ఆర్.అండ్.బి,పంచాయతీరాజ్ శాఖలు

**- రోడ్లపైన గుంతలు పడి ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేడు**

**- సిపిఎం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి.జహంగీర్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 14(నిజం చెపుతాం)జిల్లా వ్యాప్తంగా వర్షాలకు పెద్ద ఎత్తున గ్రామాలలో మరియు ప్రధాన జాతీయ రహదారులైన రోడ్ల పైన గుంతలు ఏర్పడి ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ఆవేదన వెలిబుచ్చారు. నిద్రావస్థలో ఆర్.అండ్.బి,పంచాయతీరాజ్ శాఖలు ఉన్నాయని ఆరోపించారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని జి.ఎన్.పి పంక్షన్ హాల్లో సిపిఎం భువనగిరి మండల స్థాయి పార్టీ సభ్యుల క్లాసులు నిర్వహించగా ఈ క్లాసుల బోధించడానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వర్షాలు కురవడం వల్ల రోడ్లు మొత్తం కూడా గుంతలు ఏర్పడి గుంతలలో నీళ్లు నిలిచి దారి కనబడక అనేకమంది వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఈ గుంతలను పూడ్చడంలో ఈ రెండు శాఖలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. తట్టెడు మట్టి కూడా గుంతలలో పోసే పరిస్థితి లేదని హైవే రోడ్ల వెంబడి కాజివేలు ఉండడం వల్ల వర్షాలకు రోడ్లపై నీళ్లు పోవడంతో రాకపోకలు ఇబ్బందులు జరుగుచున్నాయని చాలామంది ప్రయాణికులు తెలియక నీళ్లు దాటడం వల్ల ప్రాణాలు కూడా కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము హై లెవెల్ బ్రిడ్జిని లను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్న రోడ్ల విషయంలో నోరు మెదపడం లేదని,మరమ్మతులు చేపట్టడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వము తగిన నిధులు కేటాయించి ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన,పోరాటాలు కొనసాగిస్తామని జహంగీర్ హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ...అనాజిపురం నుంచి జంపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేయాలని, చిన్నేరు వాగు పైన మరియు నాగిరెడ్డిపల్లి నందనం హైవే పైన హై లెవెల్ బ్రిడ్జినిలను నిర్మాణం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లాసుల ప్రారంభానికి ముందు పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్ ఆవిష్కరించగా ఈ క్లాసులకు సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్,అన్నంపట్ల కృష్ణ,మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,బొల్లెపల్లి లీలా,సిలివెరు ఎల్లయ్య,పాండాల మైసయ్య,మోటె ఎల్లయ్య,కొండపురం యాదగిరి,మద్యపురం బాల్ నర్సింహ,కళ్లెం లక్ష్మీనరసయ్య,మండల నాయకులు వడ్డబోయిన వెంకటేష్,జటా అంజిరెడ్డి,అనాజిపురం గ్రామ శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశ్,కడారి కృష్ణ,సభ్యులు యండి జహంగీర్,ముచ్చపతి బాలయ్య, బీసు సతీష్,మైలారం శివ,ఆకుల బిక్షపతి,నారగోని బాలరాజు,నాగుల రాజు,బొల్లెపల్లిప్రవీణ్,భాను,కళ్యాణి, గీత,మౌనిక,శ్రీలత,లలిత తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం




**భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్14నిజం చెపుతాం)భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ** పరిధిలో ఉన్నా రెండువ వాడ్డు రేవనపల్లి గ్రామానికి చెందిన నూనె లక్ష్మినారాయణ ఇంటి ముందు ఇనుప ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరమైన స్థితిలో ఉంది. స్థానిక అధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.గత రెండూ రోజులుగా కురిసిన వాన వలనపరిస్థితి చాలా ఆందోళన కలిగించే అంశం, ఎందుకంటే పిల్లలు ఆడుకునే చోట లేదా రాకపోకలు సాగించే మార్గంలో ఇటువంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే, తీవ్రమైన ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉంది. ఈ విషయంపై స్థానిక విద్యుత్ శాఖ అధికారులు వచ్చి వేంటనే ఈ ఇనుప విద్యుత్ స్తంభం నీ తొలగించి, దీనిని సరిచేయమని గ్రామస్తులు కోరుతూన్నారు.

# చౌటుప్పల్ మండల కేంద్రంలో బిజెపి సేవాపక్షం కార్యశాల ఏర్పాటు



చౌటుప్పల్,సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం):, భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలంలో సేవా పక్షం కార్యశాలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ..సెప్టెంబర్ 17 భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2 సేవాపక్షం కార్యక్రమాలు,17 సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గ్రామ గ్రామాన నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి తాటిపాముల శివకృష్ణ గౌడ్,జిల్లా కార్యదర్శి ఉడుగు యాదయ్య గౌడ్,సేవా పక్షం కార్యక్రమ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్,చింకని మల్లేశం యాదవ్,పొట్టబతిని బాలరత్నం,పర్నే శ్రీనివాసరెడ్డి,పులిగిళ్ళ శ్రీనివాసాచారి,దిండు భాస్కర్ గౌడ్,పబ్బతి శేఖర్ గౌడ్,యాస అశోక్ రెడ్డి,అల్మాస్పేట గౌతమ్,తోకల మహేందర్ రెడ్డి,మోరే నాగేష్,బత్తుల మహేష్,దెండే అడవయ్యా,బోరంగడ్డ నరేందర్ రెడ్డి,మలిగే వెంకటేశం,మందుల బీరప్ప,గుర్రం రవీందర్,కంచర్ల వెంకట్ రెడ్డి,కనకా చారి, తదితరులు పాల్గొన్నారు.

# ముందుకు సాగని రుద్రవెల్లి బిడ్జి నిర్మాణ పనులు



భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్14(నిజం చెపుతాం)పోచంపల్లి-బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద, లోలెవెల్ మూసీ నదిపై నిర్మాణ వంతెన పనులు గత ప్రభుత్వాలు,మారినా ముందుకు సాగడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20నెలలు అయిపోయింది.అయినా కూడా జులూరు-రుద్రవెల్లి బ్రిడ్జి, నిర్మాణ వంతెన పనులు పట్టించుకునేవాడు లేదుఈ వర్షకాలంలో పోచంపల్లి మండల ప్రజలకి అటు బీబీనగర్, ఘట్కేసర్,ఉప్పల్,బోనగిరి నుంచి వచ్చే ప్రజలకి ఎంతో ఇబ్బంది. ఈ మూసీనదికి వరదలు వచ్చిన, ప్రతిసారి రాకపోకలు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చేయాలని జూలురు-రుద్రవెల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

# కాకినాడ లో పన్నెండో (12) దఫా 10 మందికి సుమారు 9 లక్షల 24 వేల 536 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ.**

కాకినాడ, సెప్టెంబర్ 14 (నిజం ప్రతినిధి):కాకినాడ గుడారిగుంట లో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో గల 10 మందికి 9లక్షల 24 వేల 536 (9,24,536/-) రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్ధిదారులు (కలగంటి చందు, తోటకూర దియా శ్రీనిజ, పెద్దిరెడ్డి వెంకట సత్య ప్రభావతి, సుందర వెంకట భాస్కర్, దడాల నాగ భూషణం, సైనవరపు రమ లక్ష్మణ్, పులగల నాగేశ్వరావు, పోసిన సత్యనారాయణ, కదలి శేషుబాబు, నక్క వీరబాబు) లకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ, గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న కూడా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు.ఇప్పటి వరకు 1 కోటి 22 లక్షల 67 వేల 952 రూపాయల విలువ చేసే చెక్కులు (%ూజ% )లతో కలిపి 117 మందికి అందించడం జరిగింది అని తెలిపారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఎన్నిక





**- రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కె.వెంకట నరసయ్య**

చౌటుప్పల్,సెప్టెంబర్14 (నిజం చెపుతాం ):తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేశిడి వెంకట నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇతను గతంలో చౌటుప్పల్,సర్వేలు గురుకుల విద్యాలయాల్లో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్నారు.ఉపాధ్యక్షుడిగా డి.సంపత్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా కే.సుబ్బారావు,సంయుక్త కార్యదర్శిగా కెరమాదేవి, కోశాధికారిగా వీ.తిరుపతిరెడ్డి,కార్యవర్గ సభ్యులుగా ఎస్.వెంకటాచార్యులు, ఆర్.ఉపేందర్ రెడ్డి,గౌరవ సలహాదారులుగా కే.రవిచందర్,తీరందాసు శ్యాంసుందర్ లు ఎన్నికైనట్టు ప్రకటించారు.

# ఫ్లిప్‌కార్ట్‌కు భారీ నష్టాలు.. ఆదాయం పెరిగినా తప్పని కష్టాలు

ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం, వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్ ఇండియా భారీ నష్టాలను ప్రకటించింది. 2025 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో (%ఖీ%25) కంపెనీ ఏకీకృత నష్టాలు మరింత పెరిగి రూ.5,189 కోట్లకు చేరాయి. ఆదాయం గణనీయంగా పెరిగినప్పటికీ, ఖర్చులు కూడా అదే స్థాయిలో పెరగడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ టోఫ్లర్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, గత ఆర్థిక సంవత్సరంలో (%ఖీ%24) ఫ్లిప్‌కార్ట్ ఇండియా నష్టం రూ.4,248.3 కోట్లుగా ఉంది. కాగా, ఈ ఏడాది అది రూ.5,189 కోట్లకు పెరిగింది.

# డివిజన్ అభివృద్ధే మా ప్రధాన ధ్యేయంగా పని చేస్తాం...

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**



శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి. త్వరలో పాపిరెడ్డి కాలనీ లింక్ రోడ్డు పనులు పూర్తి చేసి వాహనదారులకు ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. పాపిరెడ్డి నగర్ లో వివిధ సమస్యలపై పర్యటించి పరిశీలించిన కార్పొరేటర్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో రూ. 1 కోటి 40 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను సంబంధిత అధికారులతో, స్థానికవాసులతో కలసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. స్థానిక ప్రజలు విద్యుత్, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగ కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ.. ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ డివిజన్ అభివృద్ధికి కృషిచేస్తూ, ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించి కృషిచేస్తామన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వారి విమర్శలకు సరైన సమయంలో సమాధానం చెబుతామని... ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సూచించారు. వర్షపు నీటి ప్రవాహం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని.. శాశ్వత పరిష్కార దిశగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు కాలయాపన చేస్తున్నారన్నారు. ఐదు దశాబ్దాలుగా లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరద నీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ సహకారంతో సమస్యను పరిష్కరించి నీటి ప్రవాహం కోసం చర్యలు తీసుకున్నామన్నారు. చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సైతం వర్షపు నీరు ప్రవహించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందించి కార్యచరణ చేపడుతున్నామని తెలిపారు. సీసీ రోడ్డు పనులకు ఇరువైపులా ఉన్న ర్యాంపులను, అరువులను తొలగించి స్థానిక కాలనీవాసుల సౌలభ్యం కొరకు రోడ్డు వెడల్పుగా ఉండుటకై రాంపులను, అరువులను తొలగించాలని సూచించారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి నాణ్యతతో చేపట్టాలని స్థానిక వాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను జాప్యం చేయకుండా చూడాలని తెలిపారు. స్థానికులు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని అప్పుడే పనులు నాణ్యతగా జరుగుతాయని అన్నారు. రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు నాసీరకంగా చేపడితే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్, కుమార్, విజయ్, ఖాసీం, కొండల్ రావు, శ్రీనివాస్ యాదవ్, వినోద్, కొండయ్య, రాజేష్, అంజయ్య, యాదయ్య, సుభాష్, రమణ, ఆంజనేయులు, సాయిరామ్, వినోద్, డేవిడ్, రాజు, ఆంజనేయులు, సురేష్, కిరణ్, మురళి, కుమారి, కృష్ణవేణి, సురేఖ, లక్ష్మి, స్థానిక బస్తీవాసులు, విద్యుత్ విభాగం సభ్యులు, వాటర్ వర్క్స్ విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీచర్స్ డే వేడుకలు.




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో టిచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్స్ కరస్పాండెంట్ దంపతులు త్రిమూర్తులు పొన్నాడ, వాణి పొన్నాడ లను టీచర్లు ఘనంగా సన్మానించారు. సమాజం లో ఉపాధ్యాయ వృత్తి కి విశిష్టమైన స్థానం, గుర్తింపు ఉందని దాన్ని కాపాడుతూ విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందించాలని త్రిమూర్తులు సూచించారు. తల్లిదండ్రులు మన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులను భావి భారత పౌరులు గా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తమ స్కూల్స్ ల్లో పని చేస్తున్న ఉపాధ్యాయురాళ్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ పద్మావతి, సక్కుబాయి, మధుస్మీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబి ర్యాలీ ఘనంగా నిర్వహణ

**- అతిథులుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్**




అంబర్ పెట్, సెప్టెంబర్ 14:( నిజం చెబుతా )పవిత్ర మిలాద్ ఉన్ నబి సందర్భంగా అంబర్‌పేటలో నిర్వహించిన శోభాయాత్ర ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అతిథులుగా విచ్చేసి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ ముక్రం హోటల్ నుండి ప్రారంభమై ఖాదీర్ బాగ్ మీదుగా పటేల్ నగర్ చౌరస్తా వరకు శాంతియుతంగా కొనసాగింది. ముస్లిం మత పెద్దలు, మైనార్టీ యువత, పలు రాజకీయ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని సామరస్యాన్ని చాటిచెప్పారు. ర్యాలీ ముగింపు సందర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పటేల్ నగర్ చౌరస్తాలో మత పెద్దలు, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,"ప్రవక్త మహమ్మద్ సాహెబ్ జన్మదినాన్ని శాంతియుతంగా, ఉల్లాసంగా జరుపుకుంటూ ఈ ర్యాలీని నిర్వహించడం చాలా ఆనందకరం. ఇది సామాజిక ఐక్యతకు నిదర్శనం," అని పేర్కొన్నారు.అనంతరం ఓవైసీ నగర్‌లో అమీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందు భోజనకార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అఫ్రోజ్ పటేల్, షానూర్, మోసిన్, సలీం, అజార్, జమీల్, గౌస్, పాషా, హైమద్, సమీర్, ముక్రం, అక్బర్, ఇమ్ము తదితరులు పాల్గొని వేడుకలకు మరింత వెలుగు నింపారు.

# నల్ల బెల్లం తరలిస్తున్న మహిళ అరెస్ట్

**- అమన్ గల్ ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహాన్...**

మాడ్గుల సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం):అక్రమంగా నల్ల బెల్లం తరలిస్తున్న మహిళా నుండి 150 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ బద్యా నాద్ చౌహాన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలానికి చెందిన ఎల్లమ్మ అనే మహిళ హైదరాబాదు నుండి 150 కేజీల బెల్లం,15 కిలోల పట్టికను స్వగ్రామానికి తరలిస్తుండగా ఆమనగల్ లో అనుమానస్పదంగా కనిపించిన ఆమెను విచారించగా బెల్లం తరలిస్తున్న మాట వాస్తవమే అని ఆమె ఒప్పుకోవడంతో తరలిస్తున్న బెల్లాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వివరించారు. దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాటు సారాయి తయారు చేయడానికి మాడ్గుల, ఆమనగల్,కడ్తాల్, తలకొండపల్లి మండలాలలోని గ్రామాలలో నల్ల బెల్లాన్ని అధిక మొత్తంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిలువ చేసినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా అనుమతులు లేకుండా ఫామ్ హౌస్, ఫంక్షన్ హాల్, హోటలలో మద్యం పార్టీలు ఏర్పాటు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై బాలరాజ్,సిబ్బంది సురేష్, శ్రీను,శ్రీజ తదితరులు ఉన్నారు.




# ఆంధ్రా జట్టుకు విదేశీ కోచ్... రాష్ట్ర క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయానికి తెరలేపింది. రాష్ట్ర క్రికెట్ చరిత్రలోనే తొలిసారిగా ఒక విదేశీ క్రికెటర్‌ను ప్రధాన కోచ్‌గా నియమిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. 2025-26 రంజీ సీజన్‌కు గాను ఆంధ్రా పురుషుల క్రికెట్ జట్టుకు న్యూజిలాండ్ మాజీ క్రికెటర్, ప్రముఖ కోచ్ గ్యారీ స్టీడ్‌ను హెడ్ కోచ్‌గా నియమించినట్లు ఏసీఏ శనివారం అధికారికంగా ప్రకటించింది.ఈ నియామకంపై ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ, రాష్ట్రంలోని యువ క్రికెటర్లకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. "ఆంధ్రా ఆటగాళ్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే ఆశయంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. న్యూజిలాండ్ జట్టు కోచ్‌గా గ్యారీ స్టీడ్ పదవీకాలం ముగియడంతో ఆయన్ను సంప్రదించాం. అన్ని ఫార్మాట్లలో ఆయనకు అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. ఆయన

# బూర్గుల రామకృష్ణ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి..

**- పాల్గొన్న కాంగ్రెస్ నేతలు,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జేఏసీ నాయకులు**



షాద్ నగర్ సెప్టెంబర్ 14( నిజం చెపుతాం)బీ స్వాతంత్ర ఉద్యమకారుడుగా, కవిగా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు పాత్ర ప్రశంసనీయమైనదని, బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన జీవితాన్ని ఆదర్శవంతంగా మలుచుకున్నారని వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. బూర్గుల వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మారుమూల గ్రామమైన గురుకులలో జన్మించి కవిగా, సమరయోధుడిగా, నాయకుడిగా, న్యాయవాదిగా భిన్న పాత్రలు పోషించిన బూర్గుల దేశానికే వన్నె తీసుకువచ్చారని ప్రశంసించారు. 14 భాషలలో అనర్గళంగా మాట్లాడగల సామర్థ్యం ఆయన సొంతమని అన్నారు. రక్షిత కౌలుదారు చట్టం ద్వారా నిరుపేదలకు భూములు ఇచ్చి ఆదుకున్న మహనీయుడు అన్నారు. తెలుగు రాష్ట్రాలను ఒకటి చేయడం కోసం తన ముఖ్యమంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన గొప్ప మనసు ఆయనదని అభినందించారు.షాద్ నగర్ నియోజకవర్గం నుంచి తొలి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయిన బుర్గుల పనిచేసిన నియోజకవర్గంలో తాను ఈరోజు ఎమ్మెల్యేగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆయన చేసిన భూసంస్కరణలు దేశానికే ఆదర్శవంతంగా మారాయని అన్నారు. పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, రాజు, బాలరాజు గౌడ్, మురళీమోహన్ (అప్పి), మాధవులు యాదవ్, ఆంజనేయులు, శేఖర్, పెంటయ్య, అంజి యాదవ్, గోపాల్ నాయక్, శీను నాయక్, అర్జున్, లక్ష్మణ్, తుపాకుల శేఖర్, మాణిక్యం, సీతారాములు, సుదర్శన్, భాస్కర్ గౌడ్, రమేష్, టీజేఏసీ నేతలు జనార్దన్, టీజీ శ్రీనివాస్, వీరేశం, కరుణాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా చల్ల నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు...




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - టీపీసీసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెల జయ. రాబోయే ఎన్నికలలో అఖండ విజయం కాంగ్రెస్దే... మహిళలు అభివృద్ధి చెందాలి...కాంగ్రెస్ పార్టీ టిపిసిసి లేబర్ సెల్, ఐ ఎన్ టి యు సి. చల్ల నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆటో స్టాండ్ సమీపం దగ్గర ఉన్న రాజీవ్ గృహకల్పలో టీపీసీసీ లేబర్ సెల్ శేర్లింగంపల్లి జనరల్ సెక్రెటరీ మల్లెల జయ అధ్యక్షతన నిర్వహించారు, ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్, హాస్పిటల్ టిపిసిసి అధ్యక్షుల సంఘం నల్ల సంజీవరెడ్డిల సంయుక్తంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలను అన్ని రంగాలలో ఆదుకుంటుందన్నారు, నిరుపేదలకు అన్ని రంగాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి సంకల్పంతో అన్ని పథకాలను అమలు అయ్యేలా చూస్తున్నారన్నారు, శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షురాలు మల్లెల జయ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో అంచలంచలు అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామన్నారు, మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘాలకు వివిధ పథకాలు. ఏర్పాటు చేసుకోవడానికి మంజూరు చేస్తుందని సూచించారు నియోజకవర్గం కార్యకర్తలు. అభిమానులు. భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలను కాపాడుకుందాం

**- మాజీ వార్డు సభ్యుడు ఏర్పుల శివలింగం..**




మాడ్గుల సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో గత కొన్ని నెలలుగా గుర్తుతెలియని వ్యక్తులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాత్రి వేళలో మద్యం సేవించి ఖాళీ సీసాలను ధ్వంసం చేసి విద్యార్థి,విద్యార్థులకు, ఉపాధ్యాయులను మనోవేదనకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన నిజం న్యూస్ తో మాట్లాడుతూ మన గ్రామంలోని విద్య మందిరం, మందిరం బాగుంటేనే మన గ్రామం అభివృద్ధి చెందుతుంది.మన గ్రామంలోని బడిని,గుడిని కాపాడుకునే బాధ్యత మన గ్రామ యువతపై ఆధారపడి ఉందని ఆయన అన్నారు.మన గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు పాల్పడకుండా మన గ్రామంలోని బడి,గుడిని కాపాడుకుంటే మన గ్రామం ఉన్నత శిఖరాలకు చేరుకుంటుందని ఆయన గ్రామ యువకులను కోరారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోని, గ్రామంలోని గోడలపై పాఠశాల ఆవరణలో మద్యం సేవించడం చట్టరీత్య చర్య అని,నేటి బాలలే రేపటి పౌరులు అని వీటితోపాటు నీతివంతమైన సూక్తులు రాయించినట్లు ఆయన చెప్పారు.

# లంగర్ హౌస్ దసరా ఉత్సవ సమితి అధ్యక్షునిగా అల్వాల ఇంద్రసేనారెడ్డి...



గండిపేట్, సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ దసరా ఉత్సవ సమితి నూతన అధ్యక్షునిగా అల్వాల ఇంద్రసేనారెడ్డి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవ సమితి కమిటీ ఆధ్వర్యంలో లంగర్ హౌస్ లోని రామలీల మైదానంలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికైన ఈ సందర్భంగా స్థానికులు ఆల్వాల రవీందర్ రెడ్డి, చున్ను సింగ్ తో పాటు పలువురు ఇంద్రసేనారెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# రోజురోజుకు ప్రజా అనుభూతి పొందుతున్న మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - నెహ్రూ నగర్లో 'మన బస్తి బాట' 4వ రోజు కార్యక్రమం విజయవంతం. -106వ డివిజన్ ప్రజల సమస్యాలను వీధి వీధిగా అవగాహన చేసుకున్న రవి యాదవ్. ఈరోజు 14/09/2025 శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106వ డివిజన్ నెహ్రూ నగర్లో ఆదివారం "మన బస్తి బాట" 4వ రోజు కార్యక్రమం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఉదయం 7 గంటలకే నెహ్రూ నగర్ చేరుకుని, వీధి వీధిగా, ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యాలను నేరుగా విన్నారు. ప్రజలు తెలిపిన ప్రధాన సమస్యలు తాగునీటి సమస్య: నీటి సరఫరా సమయం నిర్ణయించబడకపోవడం, 4-5 రోజులకు ఒకసారి మాత్రమే నీరు రావడం, అన్ని ప్రాంతాలలో డ్రైనేజీ సమస్యలు తీవ్రమైన స్థితిలో ఉన్నాయి, డ్రైనేజ్ పైపుల కింద పైపులు పూర్తిగా దెబ్బతిన్నాయి. డ్రైనేజ్ పైపుల పైన కొత్త రోడ్డు నిర్మాణం జరిగింది , దీని వలన రోడ్డు అంతటా నీరు ప్రవహిస్తోంది. అందువలన టెంపుల్, మసీదు మరియు చర్చికి ,స్కూల్ కి వెళ్తున్న పిల్లలు మరియు ప్రజలు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు, విద్యుత్ స్తంభాలపై దీపాల లోపం, రోడ్లపై నిరంతరం మన్జిరా నీరు ప్రవహించడం, పాఠశాలకు వెళ్లే చిన్నపిల్లలకు నడక సమస్య, అశుభ్రత వల్ల దోమలు మరియు ఆరోగ్య సమస్యలు, ప్రాథమిక మౌలిక సదుపాయాల పూర్తిగా లేకపోవడం అని విన్నవించుకున్నారు. స్థానిక కార్పొరేటర్ మరియు ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు. ప్రజల అవసరాల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. అని ప్రజలు తమ నిరాశను వ్యక్తం చేశారు. నెహ్రూ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను చూసి రవి యాదవ్ చాలా బాధపడ్డారు. స్థానిక నాయకులు ప్రజల అవసరాల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యం చాలా విచారకరం. ఈ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను. ప్రతి సమస్యకు పరిష్కారం కనుగొనే వరకు నేను నిరంతరం పని చేస్తాను అని రవి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, వెంకట చారీ, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, సురేష్ యాదవ్, ప్రభాకర్ గౌడ్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి, రాజు గౌడ్, వద్దే శ్రీనివాస్, జంగయ్య, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, కృష్ణ, నర్సింహా, మొహమ్మద్, దివ్య, నిరూప, నాగమణి, అనిత, తదితరులుపాల్గొన్నారు.ం

# కూసుమంచి మండలంలో వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందజేత



పాలేరు, సెప్టెంబర్ 14 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని కూసుమంచి, మునిగేపల్లి, నేలపట్ల,కోక్యాతండా,గట్టుసింగారం, పెరకసింగారం, జక్కపల్లి ఎస్సీ కాలనీ, మంగళ్ తండా, భగత్ వీడ్ తండా, నాయకేన్ గూడెం, పాలేరు, నరసింహులగూడెం,ఉడతలుగూడెం,గైగోలపల్లి, పోచారం, కిష్టాపురం, ముత్యాల గూడెం,ధర్మ తండా, లోక్య తండా, గంగ బండ తండా, గురువాయిగూడెం గ్రామాల్లో అనారోగ్య కారణాలతో మరణించిన కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద 10,000/వేల రూపాయలు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ సహాయం మానవతా మన్ననుకు మారుపేరుగా నిలుస్తుంది అని స్థానికులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు, మరియు సి డి సి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, కూసుమంచి మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, మహమ్మద్ అఫీజుద్దీన్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, బొంగా నాయక్, జర్పుల శ్రీను నాయక్, అంతోటి వెంకన్న కొండామహిపాల్ ,మహమ్మద్ రఫీ, శేఖర్ రెడ్డి , సోషల్ మీడియా గోకినపల్లి గోపి, బోయిన సాయి, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేద కుటుంబాలకు ఆర్థిక అండ పీఎస్ఆర్ ట్రస్ట్ తోడ్పాటు



పాలేరు, సెప్టెంబర్ 14 ( నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తిరుమలాయపాలెం మండల పరిధిలో ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు మరణించిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆదివారం ఆర్థిక సాయం అందజేసింది. తిరుమలాయపాలెం, పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, అజ్మీర్ తండా, హైదర్ సాయిపేట, జోగులపాడు, చంద్రు తండా, పాతర్లపాడు, దమ్మాయిగూడెం, ఏలువారిగూడెం, బీరోలు, బచ్చోడు, బచ్చోడు తండా, జూపేడ, సోలీపురం, కాకరవాయి, సుద్దవాగు తండా, రఘునాధపాలెం, హస్నాబాద్, సుబ్లేడు, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, మేడిదపల్లి, తాళ్లచెర్వు, ఎర్రగడ్డ, కొక్కిరేణి గ్రామాల్లోని 70 కుటుంబాలకు ఈ సాయం అందజేయబడింది. కష్టకాలంలో పేదలకు అండగా నిలిచే ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగం అమలు కాకుంటే ప్రజలు తిరగబడతారు

**- పొరుగు దేశాలు నేర్పే పాఠం ఇదే!**
**- రాజ్యాంగం గొప్పదైతెనే చాలదు, ప్రజల సంతృప్తి కీలకం**
**- స్టడీ సర్కిల్ లో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**



బోనకల్, సెప్టెంబర్ 14: నిజం చెపుతాం రాజ్యాంగం బాగుండడమే కాదు దాని అమలు కూడా కీలకమని, ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలకుల పోకడలు ఉంటే తిరుగుబాటు తప్పదని పొరుగుదేశాలైన నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్ లలో జరుగుతున్న సంఘటనలు పాఠం నేర్పుతున్నాయని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన రాజ్యాంగ అధ్యయనం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం మంచిదైతే సరిపోదని అమలు కూడా ముఖ్యమని పొరుగు దేశాల అనుభవం తెలుపుతోందన్నారు. అంబేద్కర్ గొప్పతనాన్ని గుర్తిస్తూనే ప్రజలు ఎందుకు తిరుగుబాట్లు చేస్తారో పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్పత్తి, పంపిణీ, వినిమయం సందర్భంగా ప్రజల మధ్య సంబంధాలు, వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి పాలకులు ప్రయత్నాలు చేయకపోతే ఏ దేశంలోనైనా తిరుగుబాట్లు తప్పవని హెచ్చరించారు. భారత దేశంలో కార్పొరేటీకరణ, మతోన్మాదం, ప్రశ్నించే శక్తులపై నిర్బంధం, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం పరచడం వంటి రాజ్యాంగ విరుద్ధ ప్రయత్నాలు ముదిరితే దేశ మనుగడ ప్రమాదమేనన్నారు. ప్రకృతి వనరుల సద్వినియోగం, ప్రజల జీవన ప్రమాణాలు, శాస్త్రీయ దృక్పథంతో ఉత్పత్తి, పంపిణీ, వినిమయం జరగాలన్నారు. అవసరం కోసం ఉత్పత్తి, లాభం కోసం ఉత్పత్తి అనేది సమాజంలో అనేక అంశాలతో పాటు రాజ్యాంగంలో జరగాల్సిన సవరణలు ఏమిటన్నది కూడా సూచిస్తుందన్నారు. ప్రజలు చైతన్యం పెంచుకోకపోతే కార్పొరేట్, మతోన్మాద శక్తులు ఉన్న రాజ్యాంగ విలువలను కూడా ధ్వంసం చేస్తాయన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం, ఉత్పత్తి సంబంధాలు సక్రమంగా ఉండేలా సవరణలు చేసుకోవడం రెండూ కీలకమేనని తెలిపారు. ఈ స్టడీ సర్కిల్ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, బూర్గుల అప్ప చారి, దొండపాటి సత్యనారాయణ, కూచిపూడి మురళి, జొన్నలగడ్డ సునీత, బోయినపల్లి వీరబాబు, ఉప్పర శ్రీను, చేపూరి వెంకటేశ్వర్లు, బొప్పాల అజయ్ కుమార్, బొప్పాల రమేష్, చలమల అజయ్, కుక్కల కోటేశ్వరరావు, కొసాని సూర్య ప్రకాష్ రావు, పి స్వామి, ఎం విష్ణువర్ధన్, తేనె వెంకటేశ్వర్లు, నిమ్మల రామారావు, పెద్దప్రోలు కోటేశ్వరరావు, చింతలచెరువు పాపారావు, నల్లగొర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



పాలేరు, సెప్టెంబర్ 14 ( నిజం చెపుతాం న్యూస్) నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీనివాసరావు - రాజేశ్వరి కుమార్తె కావ్య వెడ్స్ యశ్వంత్ నూతన దంపతులను పుష్పగుచ్ఛం ఇచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అనంతరం అదే గ్రామానికి చెందిన మల్లెల ఉపేంద్ర చారి శైలజల దంపతుల కుమార్తె నూతన పట్టు వస్త్రాల కార్యక్రమానికి హాజరై చిన్నారులను శ్రావణి , భువన్ సాయి లను అక్షింతలు వేసి చిన్నారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు శాఖమూరి సతీష్, కమదాన ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ న్యూస్ చానెల్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎన్నిక

**- కొత్త కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించిన రాష్ట్ర కమిటీ**
**- రాష్ట్ర నలుమూలలనుంచి యాభై మందికి పైగా హాజరైన యూట్యూబ్ ఛానెల్స్ ప్రతినిధులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం)బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ యూట్యూబ్ న్యూస్ ఛానల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జయగణేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా యూట్యూబ్ న్యూస్ ఛానల్ల సీఈఓ లు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించిన ఈ ఎన్నికలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పులిపాటి పాపారావుమాట్లాడుతూ,జర్నలిజం ఒక పవిత్రమైన బాధ్యత అని, ముఖ్యంగా నేటి కాలంలో యూట్యూబ్ ఆధారిత జర్నలిజం వేగవంతమైన సమాచారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. మీడియా యొక్క అసలు బలం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను వెలుగులోకి తేవడంలోనే ఉందని స్పష్టం చేశారు. యూట్యూబ్ జర్నలిస్టులు మరింత బాధ్యతతో పనిచేస్తూ, నైతిక విలువలు కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో ఎన్నికైన కమిటీ ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, సామాజిక సమస్యలను ఎటువంటి భయం లేకుండా ప్రజల ముందుంచాలని సూచించారు. ప్రతి జర్నలిస్టు తన వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావిస్తేనే సమాజంలో మార్పు తీసుకురాగలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా గౌరవ అధ్యక్షులు టి.రామ్ నరసింహ అధ్యక్షులు అని శెట్టి సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు మాలోత్ వేణు , ప్రధాన కార్యదర్శి కోడి రెక్కల కమలాకర్ , కార్యదర్శి బీరా రవీందర్ నాథ్ , సహాయ కార్యదర్శి దాస్యం మహేష్ , ట్రెజరర్ శనగ లక్ష్మణ్ , గౌరవ సలహాదారులు బృహస్పతి శ్రీరామ్,ఋషి కుమార్ కార్యవర్గ సభ్యులు:మోట జగదీష్ ,భూపతి అశోక్ ,సురేష్ ,ప్రసాద్ లను రాష్ట్ర కమిటీ అభినందించింది. భవిష్యత్తులో జిల్లాలో యూట్యూబ్ న్యూస్ జర్నలిస్టుల సంక్షేమం కోసం, వారికి కావలసిన రక్షణ కోసం, అలాగే వృత్తి నైపుణ్యాల పెంపుకోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని పులిపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ వైస్ ప్రెసిడెంట్ యం.డి ఫైసుద్దీన్,జనరల్ సెక్రటరీ పులకంటి శ్రీనివాస్ , ట్రెజరర్ రామ్ టెంకి శ్రీనివాస్,సెక్రటరీ రామడుగు కొనరన్న,పల్లె నరసింహ రెడ్డి ,సహాయ కార్యదర్శి కర్రే.నరేందర్ గౌరవ సలహాదారు యం డి గౌస్ పాషా , ఎక్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డి.ప్రేమ్ కుమార్ ,భరత్ జిల్లా స్థాయి సభ్యులు, నూతన కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ భరోసా

**- పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం**



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 14 నిజం చెబుతాం న్యూస్,,తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇటీవల పలు కారణాలతో మరణించిన తిరుమలాయపాలెం మండల పరిధిలోని తాళ్ళచెరువు తిరుమలాయపాలెం పింద్రిప్రోలు కేశవాపురం అజ్మీర తండా తెట్టెలపాడు దమ్మాయిగూడెం పాతర్లపాడు హైదర్ సాయిపేట చంద్రు తండా గోల్ తండా జోగులపాడు మేడిద పల్లి ఏలువారి బీరోలు బచ్చోడు బచ్చోడు తండా జూపెడ కాకరవాయి సోలిపురం సుద్దవాగు తండా రఘునాథ పాలెం సుబ్లేడు హస్నాబాద్ మహమ్మదాపురం ఇస్లావత్ తండా గ్రామాలకు చెందిన ఒక్కొక్క కుటుంబాలకు 10000 రూపాయలు చొప్పున 70 కుటుంబాలకు సుమారు 7 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్ కొప్పుల అశోక్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వనవాసం నరేందర్ రెడ్డి నల్లమల్ల ప్రతాప్ జడల నగేష్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ బత్తుల రవికుమార్ ఉన్నం రాజశేఖర్ తాటికొండ కిరణ్ మాజీ రామసహాయం అరవింద్ రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి మిరియాల విక్రమ్ రెడ్డి ఎంపిటిసిలు గోళ్ళ లింగయ్య గుగ్గిళ్ళ అంబేద్కర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి షేక్ సైఫుద్దీన్ లంజపల్లి శ్రీనివాస్ హలావత్ శ్రీనివాస్ పంది అంజయ్య కట్కూరి శ్రీనివాస్ రెడ్డి మోరపాక నాగయ్య గూడూరు ఉపేందర్ శ్రీనివాస్ రెడ్డి రావూరి యాకుబ్ రావు చామకూరీ శ్రీనివాస్ పప్పుల సుధాకర్ . బోడ బాలాజీ దొడ్డ గురవయ్య జడల రమేష్ సోమనబోయిన మహేష్. తిమ్మిడి వెంకట్ బెజ్జనబోయిన నరేష్ ఉపేందర్ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ రాంబాబు శ్రీను పుసులూరి సురేష్ షేక్ సలీం చీకటి శ్రీను ఫయాజ్ బానోతు రాజేష్ సిమ్లా పోలే పొంగు నరసింహారావు . ఉపేందర్ . భాస్కర్ తదితరులు ం

# బాల్యవివాహ నిర్మూలన వ్యవస్థ కై అవగాహన కార్యక్రమాలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బాల్య వివాహం అనేది నేరం అది పిల్లల ఆరోగ్యం విద్య మరి రక్షణల పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ మరియు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. బాల్యవివాహాలు అంతం చేయడం అంటే బాలికలను రక్షించడమే కాదు భారతదేశ భవిష్యత్తును కూడా రక్షించడం అని తెలిపారు బాల్యవివాహాల నిర్మూలన కొరకై ప్రపంచవ్యాప్తంగా చేపడుతున్న బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమం కూనవరం మసీద్ మౌలానా అశ్రఫ్రుజా, ఎండి ఇస్మాయిల్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే హెచ్చరిక బోర్డ్ మసీదు ప్రాంగణంలో అందరికీ కనిపించేలాగా పెట్టడం జరిగింది. బాల్యవివాహాలను రూపుమాపడానికి ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ఎయిడ్ సంస్థ 12, 13, 14 తారీకులలో అన్ని దేవాలయాలు చర్చిలు, మసీదులలో బాల్యవివాహాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని పురోహితులకు ఆలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహించిన యెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని,ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాల జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ లు చేపిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని,బాల్ వివాహముక్తభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే లక్ష్యం. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ మండల సోషల్ మొబలైజర్స్ జ్యోతి, మౌనిక, మరియు మత పెద్దలు పాల్గొన్నారు

# -స్థానిక ఎన్నికల్లో.. బిఆర్.ఎస్. వైపే ప్రజల చూపు..

**-కన్వీనర్ దొడ్డి తాత రావు..**




చర్ల సెప్టెంబర్ 14 (ని చెపుతాం) స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు చూస్తున్నారని బిఆర్ఎస్. మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అన్నారు. బిఆర్ఎస్ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్.మానె రామకృష్ణ గ ఆధ్వర్యంలో 5 మండలాల అధ్యక్షు కార్యదర్శుల స్థాయి సమావేశాం జరిగింది ఈ సమావేశంలో చర్ల మండల బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఎప్పుడువచ్చిన బిఆర్ యస్ పార్టీ జడ్పిటిసి లను ఎంపీటీసీ సర్పంచ్ అభ్యర్థులను లను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రజలు బిఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని భద్రాచలం నియోజకవర్గంలో ఉప ఎన్నిక వచ్చిన ప్రజలందరు కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించుటకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలన వలన బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎమ్మెల్యే తెలం వెంకట్రావుపై ఉన్న వెతిరేకత గెలిన తర్వాత ఈ నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడేమే కాకుండా భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లను పాడు చేయడం వల్ల వేల కొలది లారీలు నడవడం వలన బ్రిడ్జిలు కృంగి పోవడం వల్ల రైతులకు యూరియా సరఫరా చేయకపోవటవలన ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు గతంలో కెసిఆర్ పరిపాలనలో ఈ నియోజకవర్గంలో ప్రయాణికులకు ఇన్ని ఇబ్బందులు ఎప్పుడు లేవు ముందు చూపుతో రైతులకు యూరియా కొరత లేకుండా చేసారు 24 గంటలు కరెంటు నీళ్లు ఇచ్చి రైతు మనసులో నిలిచిపోయారు ఇంటింటికీ కుళాయిలు పెట్టిమంచి నీళ్లు ఇచ్చి ప్రజల మనసులో నిలిచిపోయారు అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య వాజేడు వెంకటాపురం చర్ల దుమ్ముగూడెం భద్రాచలం మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు..

# లష్కరే తోయిబా కొత్త నాటకం... వరద బాధితుల సొమ్ముతో స్థావరం పునర్నిర్మాణం!

భారత వైమానిక దళం జరిపిన దాడుల్లో నేలమట్టమైన తమ ప్రధాన స్థావరాన్ని లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ తిరిగి నిర్మించే పనులను వేగవంతం చేసింది. అయితే, ఈ నిర్మాణం కోసం పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి నిధులు పొందడమే కాకుండా, వరద బాధితుల సహాయం పేరుతో సేకరించిన సొమ్మును పక్కదారి పట్టిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ జరిపిన వైమానిక దాడుల్లో మురిద్కేలోని లష్కరే తోయిబా ప్రధాన కేంద్రం 'మర్కజ్ తైబా' తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే.

# తెలంగాణ పోలీస్ ఈగల్ డిపార్ట్మెంట్ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న వీరవెల్లి శ్రీలత

నేరేడుచర్ల, 14/నిజం చెపుతాం న్యూస్: మాదకద్రవ్యాల వినియోగంపై జరిగే నష్టం పై విద్యార్థులకు అవగాహన సదస్సుల ద్వారా చైతన్యం కల్పించినందుకు నేరేడుచర్ల కు చెందిన వీరవల్లి శ్రీలతకు శనివారంతెలంగాణ ఈగల్ ఫోర్స్ ప్రశంసా పత్రానికి ఎంపిక చేయగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ వారు హైదరాబాదులో నిర్వహించినయాంటీ నార్కోటిక్స్ ( మాదకద్రవ్యాల పై అవగాహన) కార్యక్రమం అందుకున్నారు. మన దేశంలో యువత ఎక్కువగా ఉంటారు అలాంటివారు మత్తుకు బానిసై తమ జీవితాలను అస్తవ్యస్తం చేసుకుంటున్నారు దాని నుండి ప్రతి ఒక్కరిని కాపాడుకోవడం కోసం సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉద్దేశంతో వీరవెల్లి శ్రీలత ఈ కార్యక్రమంలో హాజరై నందుకు మరియు స్థానిక విద్యాసంస్థలలో 14 మాదకద్రవ్యాల పై అవగాహన క్లాసులు కండక్ట్ చేసి నందుకుగాను తెలంగాణ ఈగల్ ఫోర్స్ సర్టిఫికెట్ ను హైదరాబాదులో కత్రియ హొటల్లో జరిగిన కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు చేతుల మించి తీసుకోవడం



జరిగింది. ఈ కార్యక్రమాలలో ఇంపాక్ట్ ముఖ్య అతిథులు డి.ఎస్.పి సంతోష్ కుమార్, యాంటీనార్పొటిక్ ఇంచార్జ్ వీరమల్ల శ్రీధర్ ఇంపాక్ట్ అడ్వైజర్ శ్రీనివాస్ సోను సార్, ఇంపాక్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామచంద్రుడు , ఇంపాక్ట్ నేషనల్ ట్రైనర్ గా మమత పలువురు ఇంపాక్ట్ ట్రైనర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వా

# ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం

హుజూర్నగర్ సెప్టెంబర్ 14 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలోని పదోవ వార్డు చెందిన వినాయక కమిటీ వారు ఆదివారం రోజున హుజూర్నగర్ పట్టణంలో వనభోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్నగర్ మండలం అమరవరం జడ్పి హెచ్ ఎస్ లో స్కూల్ అసిస్టెంట్ ( హిందీ) గా పనిచేస్తున్న హుజూర్నగర్ పట్టణానికి చెందిన బోళ్ళ కవిత కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు గా అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కమిటీ తరపున ఆమెను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీసభ్యులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నాగారం సెప్టెంబర్14. నిజం చెపుతాం ఇటీవల ఫణిగిరి గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎర్ర నరేష్ తండ్రి గ్రామంలో ఎర్ర ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు ఆదివారం ఎల్లయ్య కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఎల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఆపదలో ఉన్న పేదలకు పెన్నిధిగా సీఎం సహాయ నిధి

**- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**

కోదాడ,సెప్టెంబర్14( నిజం చెపుతాం )ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 267మంది లబ్ధిదారులకు 87,78,500 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్న పేదలు అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశ్యంతో సీఎం సహాయ నిది ద్వారా ఆర్థిక సహాయం



అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# . తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ వైఖరిని తిప్పికోట్టాలి

**- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శం**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకీటేశ్వర్లు**

గరిడేపల్లి సెప్టెంబర్ 14(నిజం చెపుతాం)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ వైఖరిని తిప్పికోట్టాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం రోజు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 79వ వార్షికోత్సవం సందర్భంగా సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలు మండలంలోని గానుగబండ, కొండాయిగూడెం, రంగాపురం గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం నవాబ్ నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం,1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని ఆయన అన్నారు. 225 సంవత్సరాల పాటు హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం నవాబ్ పరిపాలన చేసినారని అన్నారు. మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో హైదరాబాద్ సంస్థానం లోని ప్రజలపై వేధింపులు, మహిళలను చిత్ర హింసలకు గురి చేసినారని ఆయన అన్నారు. నైజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినా రని, ఆయన అన్నారు. ఆనాడు ంవెట్టిచాకిరీ పేరు తో ప్రజలను దోచుకునే వారని, రైతులు పండించిన పంటలను పన్నుల రూపంలో దోచుకునే వారని, వాటన్నిటికీ వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు చేసి ప్రజలను విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టులదని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను హిందూ, ముస్లింల పోరాటంగా బీజేపీ చెప్తుందని ఆది తప్పని, చరిత్రను వక్రీకరించి బీజేపీ పబ్బంగడుపుకోవాలని చూస్తుందని ఆయన అన్నారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలు గ్రామాల్లో సంఘం ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగినారని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం



ద్వారా 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదని ఆయన అన్నారు. 4000 మంది కమ్యూనిస్టులు ఆ పోరాటంలోప్రాణాలు కోల్పోయినారని ఆయన అన్నారు. 3000ల గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకున్నారని. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి నారని అన్నారు. తెలంగాణ సాయుద పోరాటం వలన దేశ వ్యాప్తంగా ఉన్న అనేక సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనం చేసినారని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మార్గదర్శిగా తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్ర వున్నదని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపాల వద్ద, పార్టీ దిమ్మెల వద్ద ఎర్రజెండాను సిపిఐ యువ నాయకులు కొత్త విష్ణువర్ధన్ రెడ్డి ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, తిరగమల్ల కిరణ్,తాళ్ల తిరపయ్య, కట్టా అశోక్, అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, మాతంగి ఎంకన్న, కొమ్ము వెంకన్న, బందు రామయ్య, దైద ఏసు పాదం, కర్నె సైదిరెడ్డి, మెండె లింగరాజు, హలీం, పంగ గోవిందు, పంగా సైదులు, షేక్ నబి సాహెబ్, పీర్ సాహెబ్, దొండపాడు సైదులు, నబి సాహెబ్, ఈద నాగరాజు, మెండే లింగయ్య, ఈద సైదులు, రసూల్, పోకల నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రైతులకు యూరియా అగసాట్లు ఇంకెన్నాళ్లు

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 14నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం అమరవరం గ్రామంలో ఈరోజు నిర్వహించిన పత్రిక సమావేశంలో బి ఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసి కొప్పులు సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పంటల సాగు చేసి పంటలు సాగు చేసి రెండు నెలల కాలం వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ముందుచూపు లేనితనం కారణంగా రైతులకు యూరియా దొరక్క రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎరువులు కేంద్రం చుట్టూ తిరుగుతూ అగచాట్లు తప్పడం లేదని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన ప్రభుత్వం కదా తనం వల్ల రాష్ట్రంలో రైతులకు యూరియా సమస్య ఉత్పన్నమైనది మిర్యాలగూడ డివిజన్ పరిధిలో హుజూర్నగర్ నియోజకవర్గం నుండి వివిధ మందుల కంపెనీల నుండి వేగనుల ద్వారాసరఫరా చేయబడిన అధిక భాగము సుమారు 70% యూరియాను మార్క్ పెయిడ్ ద్వారా వ్యవసాయ సహకార సంఘాలకు మన గ్రోమోర్ మరియు అగ్ర కేంద్రాలకు మిగిలిన సుమారు 30% యూరియాను యాభై ఒక పైగా డీలర్స్ కి 200 పైగా షాపుల ఉన్నటువంటి వారందరికీ యూరియా అమ్మే అవకాశం ఇవ్వకుండా మిర్యాలగూడ హుజూర్నగర్ పరిధిలో ఉన్న ఐదుగురు డీలర్లకు మాత్రమే వీర అందిస్తూ పరోక్షంగా అధికార యంత్రాంగమే యూరియా బ్లాక్ మార్కెట్ కి తరలిపోయే అవకాశం కల్పిస్తున్నారని దయ పెట్టారు బ్లాక్ మార్కెట్ ద్వారా పక్కదారి పడుతున్న యూనియన్ అరికట్టి రైతేంగానికి అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి మంత్రులు అచేతనంగా ఉండి చూద్దాం అని ఎద్వా చేశారు కొందరు ప్రైవేట్ డీలర్స్ యూనియన్ బ్లాక్ చేసి తమ ఏజెంట్ల ద్వారా గ్రామాలకు తరలించి అక్కడ రైతాంగానికి అధిక రేట్లకు 500 నుండి 650 వరకు అమ్ముకుంటూ రైతులు నిలువు దోపిడీ చేస్తున్నారని వాపోయారు ముందుచూపులేని ప్రభుత్వం అలసత్యం అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పొలం పనులు వదులుకొని



ఎరువు కేంద్రాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందన్నారు నియోజకవర్గంలో 40 రోజులకు నాటుపెట్టిన వారు పొలాలకు రైతు మొదటిదప యూరియా చల్లుకోవడానికి ధరక్క రైతులు అనేక అధికారులు పడుతున్నారని ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల రాష్ట్రంలో ఎటువంటి యూరియా కొరత లేకుండా కరెంటు నీళ్లు లేకుండా కేసీఆర్ పాలల్లో రైతులకు త్వరలో ఉండేదని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మాజీ మంత్రి జగదీశ్వరి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తెలంగాణ వరి పండించిన జిల్లాగా కీర్తికి ఎక్కిందన్నారు నడి రేవంత్ రెడ్డి సమయానికి ఎరువులు దొరక్క వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నిత్య భయపడింది అని రైతులు దిక్కు సోదర స్థితిలో ఉన్నారని ఇప్పటికే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవ తీసుకొని నియోజకవర్గం లో యూరియా కొరత లేకుండా చూడాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సైడ్ అబ్దుల్ నబీ మాజీ సర్పంచులు అద్దంకి సర్వేశ్వరరావు గల్లా సైదులు షేక్ ఆలీ మాజీ ఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు మల్ల పార్టీ ఉపాధ్యక్షులు కట్ల సతీష్ కుమార్ మల్లేపల్లి నరసింహారావు మండల నాయకులు తోట బిక్షం ఎండి మజీద్ గుండు సైదులు కడియాల రమేష్ తోట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# వెలుగూరి పావనికి అభినందనల వెల్లువ

గరిడేపల్లి సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన వెలుగూరి వెంకట నరసింహారావు కవిత దంపతుల కూతురు వెలుగూరి పావని అరుణాచలప్రదేశ్ లో అగ్రికల్చర్ చదువుతోంది. ఇటీవల జరిగినటువంటి



ఐసీఏఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్) పీజీ ఎంట్రన్స్ ఆదివారం ప్రకటించిన ఫలితాలు మొత్తం భారతదేశంలోనే 88వ ర్యాంకు జనరల్, బిసి లో 52వ ర్యాంకు సాధించిన వెలుగూరి పావనిని పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రాస్తులు అభినందించారు.

# శ్రీ పబ్బతి ఆంజనేయస్వామిని దర్శించుకున్న కల్వకుర్తి డీఎస్పీ వెంకట్ రెడ్డి

ఊర్కొండ న్యూస్ 14 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయస్వామిని కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి దేవాలయ కమిటీ చైర్మన్ నా రెడ్డి సత్యనారాయణ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బంగారయ్య రమేష్ అర్చకులు ఎక్స్ అఫీషియ నెంబర్ మహేష్ స్వామి గారు అర్చకులు దత్తాత్రేయ శర్మ ప్రవీణ్ శర్మ ఊరుకొండ పోలీస్ సిబ్బంది %ూ ా ×% లచ్చ నాయక్ కానిస్టేబుల్ హర్ష దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు



# సబ్ యూనిట్ అధికారిగా రవీందర్ బాధ్యతలు

ఇచ్చోడ సెప్టెంబర్ 14,నిజం చెపుతాం: ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సబ్ యూనిట్ అధికారిగా పవర్ రవీందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సోనాల, బజార్హత్నూర్, ఇచ్చోడ, సిరికొండ బోథ్, నేరడిగొండ మండల%శ్రీశీ% నిర్వహించే వైద్య శిబిరాలకు పవర్ రవీందర్ ఇన్చారిగా వ్యవహరిస్తున్నారని అదిలాబాద్ జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ కు వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సుభాష్, రాథోడ్ కైలాష్, సుధారాణి, వసంత్ ,ఏఎన్ఎం ఆశ, కార్యకర్త తదితరులు ఉన్నారు.



# ప్రాణాలు ప్రాణంగా పెట్టీ వాగు దాటాల్సిందే

బోథ్ సెప్టెంబర్ 14(,నిజం చెబుతా%శీ%): అదిలాబాద్ జిల్లా సోనా మండలం లోని పరువుల పల్లె గ్రామానికి వెళ్ళాలంటే ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగు దాటి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్థులు , విద్యార్థులు వాపోతున్నారు. పలువురు గ్రామస్తూలు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వర్షాకాలం సమయలం గ్రామస్తులు, విద్యార్థులు ప్రాణాలను ప్రాణంగా పెట్టి వాగు దాటి ప్రయాణం చేస్తున్నామని,అంతే కాకుండా విద్యార్థులు సైతం ఆ వాగును దాటి పాఠశాలకు వెళ్లవాల్సివస్తుందని వాపోతున్నారు. పరువుల పల్లె గ్రామానికి శాశ్వత రోడ్డు, వంతెన నిర్మించకపోతే ఈ ఇబ్బందులు ఎప్పటికీ తగ్గవు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం



కురిసిన ప్రతిసారీ ఇదే పరిస్థితి ఎదురవుతుంది. సనీసం విద్యార్థుల భవిషత్తు కోసం అయినా వెంటనే రోడ్డు,వంతెన నిర్మించాలని పరువుల పల్లె గ్రామస్తులు ప్రభుత్వాన్ని వెడు కుతున్నారు.

# పరామర్శించిన ఎంపీ జి. నగేష్

నేరడిగొండ సెప్టెంబర్ 14(నిజం చెపుతాం )ఈ రోజు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్ నేరేడిగోండ మండలం గుత్పల గ్రామంలో ధుర్వ వాగు పటేల్ మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ గారు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీ నగేష్ గారు గ్రామానికి వచ్చి పరామర్శించారు అనంతరం మడవి గంగాధర్ అనారొగ్యంతో ఉన్నారని వారికి పరామర్శించారు



వారితో భాజపా నేరడిగోండ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ బిజెపి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి రాజు, గాదె శంకర్ నాయకులు కనపర్తి చంద్రకాంత్, రాజేశ్వర్, రమేష్, కోటేష్ , వెంకటేష్, సంతోష్ , రాజేందర్, పెందుర్ భీమ్ రావు పటేల్, పుర్కా జైతూ సీడం హన్మంతు గోడం లక్షన్ తో పాటు స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.!

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కందిశ్రీనివాస్ భేటీ



**- ఆదిలాబాద్ సమస్యలపై సీఎంకు వినతులు**

అదిలాబాద్ సెప్టెంబర్ 14,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి ఆదివారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. జూబ్లిహిల్స్ లోని సీఎం నివాసంలో కలిసిన కంది శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళారు. ఆదిలాబాద్ అభివృద్ధిపై తనకు ప్రత్యేక విజన్ ఉందని, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యపరంగా అన్నిరంగాల్లో ఆదిలాబాద్ ను ముందుకు తీసుకెళ్ళే విజన్ డాక్యుమెంట్ త్వరలో ప్రకటిస్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. స్థానిక ఎన్నికల్లో మంచి విజయాలు సాధించాలని, ఆదిలాబాద్ జిల్లా పరిషత్ గెలవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కందిని ఆదేశించారు. సిసిఐతో పాటు స్థానిక అంశాలపై వినతులు సమర్పించగా, సానుకూలంగా స్పందించారు. త్వరలో తాను ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వస్తానని సీఎం కంది శ్రీనివాస్ రెడ్డి తో అన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య కిసన్మానం



నేరడిగొండ సెప్టెంబర్ 14(నిజం చెపుతాం )సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ఘనంగా సన్మానించిన బజార్ హత్నూర్ మండలంలోని మొర్కండి, మదగూడ గ్రామస్తులుజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి మల్లెపూల నర్సయ్య గారు వన్నెతేస్తారు - ఆడే గజేందర్జిల్లా కలెక్టర్ గారితో మొర్కండి వంతెన గురించి మాట్లాడా, త్వరలో మరమ్మతు పనులు జరుగుతాయి మరియు నూతన పనులు కూడా త్వరగా చేసే విధంగా, అదేవిధంగా మదగూడలో గైడ్ వాల్ నిర్మాణానికి కృషి చేస్తా - ఆడే గజేందర్నాకు పదవి రావడానికి కృషి చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు, నా మండల ప్రజల ప్రేమానురాగాలు ఎప్పటి మర్చిపోను - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్యనేడు బజార్ హత్నూర్ మండలంలోని మొర్కండి, మదగూడలో ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య గారికి సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొర్కండి గ్రామస్తులతో,నాయకులతో కలసి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య గారికి ముఖ్య అతిథి ఆడే గజేందర్ కి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు గ్రామస్తులు మాట్లాడుతూ మా మండలానికి చెందిన సీనియర్ నాయకుడికి జిల్లా పదవి రావడం చాలా ఆనందంగా ఉందని, మేము అభిమానించే నాయకుడు ఈ స్థాయికి చేరడం సంతోషంగా ఉంది తెలిపారు మరియు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను మరియు ఆడే గజేందర్ గారి దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి మల్లెపూల నర్సయ్య గారు వన్నెతేస్తారు అని బజార్ హత్నూర్ మండలానికి గర్వకారణం అని తెలిపారు మరియు నియోజకవర్గంలో నూతన గ్రంథాలయాల ఏర్పాటుకు చైర్మన్ తో కలిసి కృషి చేస్తామని తెలిపారు మరియు జిల్లా కలెక్టర్ తో మొర్కండి వంతెన గురించి మాట్లాడినాని, త్వరలో మరమ్మతు పనులు జరుగుతాయి మరియు నూతన పనులు కూడా త్వరగా చేసే విధంగా, అదేవిధంగా మదగూడలో గైడ్ వాల్ నిర్మాణానికి కృషి చేస్తా - చేస్తానని తెలిపారు గ్రామంలో నెలకొన్న సమస్యలను ఖచ్చితంగా పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ, ఆత్మ డైరెక్టర్ పాశం వేంకటరమణ, ఈర్ల శివుడు, కొడారి నరేష్, మల్లెపూల విజయ్, రాథోడ్ నందు, తొడసాం నాందేవ్, తొడసాం ఇస్తారి నాందేవ్, మహారాజ్ దయానంద్, లక్ష్మణ్, సుంగు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, యువజన అధ్యక్షుడు కనిందే దినేష్, యండి సద్దాం, మౌలానా తదితరులు పాల్గొన్నారుబిం

# పల్లె దవాఖానాకు కుర్చీలను అందించిన ఉపాధ్యాయ దంపతులు



జన్నారం,సెప్టెంబర్ 14,(నిజం చెపుతాం న్యూస్) గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణను గణనీయంగా మెరుగుపర్చాలనే సంకల్పంతో జన్నారం మండలం కలమడుగు గ్రామంలోని పల్లెదవాఖానాకు 14 వేల రూపాయల విలువగల త్రీసీటర్ కుర్చీల రెండు సెట్లను ఉపాధ్యాయులు బండ శ్రీనివాస్ - అపరంజిత దంపతులు వారి అమ్మానాన్నలు కీ.శే బండ సాయిలు - మరియమ్మల జ్ఞాపకార్థంగా ఆదివారం రోజున అందించారు.ఈ సేవా కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ గంగాదేవి, ఆసుపత్రి సిబ్బంది, గ్రామ నాయకులు బొంతల మల్లేష్, నేరెళ్ల రాజన్న, విష్ణు, గౌరయ్య, ప్రభాకర్, బండ రాజారావు, దయాకర్, శ్రీకాంత్ మనికాంత్, హేమంత్, యూత్ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.సొంత గ్రామం కోసం ఉపాధ్యాయ దంపతులు అందించిన ఈ దాతృత్వాన్ని గ్రామస్థులంతా కొనియాడుతూ వారి సేవలను అభినందించారు.

# ,కుప్టి ప్రాజెక్ట్ కలగానే మిగిలిపోతుందా?



నేరడిగొండ సెప్టెంబర్ 14(నిజం చెపుతాం )నేరడిగొండ మండలం కుప్టి గ్రామ సమీపంలో కడెం నదిపై 2015 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 7:30 టీఎంసీలతో ప్రతిపాదించి తదుపరి ఐదున్నర టీఎంసీలకు కుదించి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని భావించింది. కర్ణుని చావుకు నూరు కారణాలు అన్నట్లు, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డంకులు అలానే ఉన్నాయి వాస్తవంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఐదున్నర టీఎంసీలు నుంచి మూడు టీఎంసీలు కడెం ప్రాజెక్టుకు నిరంతరం వెళ్లేలా అలాగే కడెం ప్రాజెక్టు వరద ముప్పును తప్పించేలా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని విజ్ఞులకు తెలిసిన విషయం దీని ద్వారా బోథ్ ప్రాంతం రెండు టీఎంసీలు వాడుకునేందుకే వీలున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ప్రాజెక్టు నిర్మిస్తే రెండు పంటలు పండే కుప్టి కుమారి గాజిలి గాంధారి ముల్కల్వాడు రాయపూర్ గ్రామాల దాదాపు 2 వేల ఎకరాలు భూమి నాలుగు గ్రామాలు 900 గృహ సముదాయాలు 3600 జనాభా ముంపుకు గురవుతోంది. దాదాపు పది సంవత్సరాలుగా ప్రభుత్వం ఉరడిస్తూ ఆశలు కలిపిస్తూ కాలం వెళ్ళదీస్తుంది. ఇప్పటివరకు ప్రాజెక్టును నిర్మిస్తామని హామీలిస్తున్న ప్రభుత్వం ముంపు గ్రామాల భూరేట్లపై రియాబిటేషన్ ప్రక్రియపై స్పష్టతనివ్వకపోవడంతో వారు ఆదిలోనే దీన్ని అడ్డుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల,బోథ్ నియోజకవర్గం కంటే ఎక్కువ ఖానాపూర్ లక్షెట్టిపేట్ నియోజకవర్గాలకు లాభం చేకూరుతుందని దీని నిర్మిస్తే నిజంగానే మూడు టీఎంసీలు అటు వెళ్లి ఇటు రెండు టీఎంసీలే అది కూడా లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిస్తే తప్ప ఆ ప్రాజెక్టు నీరు భూములకు అందదని పలువురు అభిప్రాయం ఇట్లాంటి సందర్భంలో తమ ప్రాంతానికి లాభం జరగనప్పుడు తమ అమూల్యమైన భూములు తామెందుకు త్యాగం చేయాలని కనీసం నేషనల్ హైవే డబల్ ఫోర్ పక్కన ఉన్న తమకు లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని నిర్వాసితుల భావన. ఏది ఏమైనా ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మించాలనుకుంటే ముందుగా నిర్వాసితుల భూసేకరణకు సంబంధించి భూముల రేట్లపై అలాగే వారి పునరావాస ప్రక్రియ పై వారి ఆందోళన తొలగించుటకు ప్రభుత్వం ఒక స్పష్టతనిచ్చి ప్రాజెక్టు నిర్మాణానికి ముందుకు వెళితే ఇబ్బందులు తప్పుతాయని సానుకూల పరిణామాలు ఏర్పడతాయని పలువురి అభిప్రాయం అలాగే ప్రభుత్వం కడెం ప్రాజెక్టుకు ఒకవేళ ఈ ప్రాజెక్టు నిర్మిస్తే ఒకటిన్నర టీఎంసీ అటు వదిలి మిగతా టీఎంసీల నీళ్లన్నీ బోథ్ నియోజకవర్గంలో ఉపయోగిస్తే ఎక్కువ మొత్తంలో లాభం జరుగుతుందని ఈ ప్రాంత వాసుల కోరిక. తూతూ మంత్రంగా నిధులు కేటాయించి మ మా అనిపిస్తే ఈ ప్రాజెక్టు నిర్మాణం మూడు అడుగులు ముందుకు ఆరడుగులు వెనుక వెళ్లి ఇది ఒక కలగానే మిగిలిపోతుంది ప్రభుత్వం నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లపై పరిష్కారం వైపు తదుపరి ప్రాజెక్టు నిర్మాణం వైపు అడుగులేస్తే అందరికీ మంచిదని ఈ ప్రాంత వాసుల అభిప్రాయం..

# వ్యభిచారం నిర్వహిస్తున్న ఒక ఇంటిపై ట్రాస్ ఫోర్స్ ,పోలీస్ల సంయుక్తంగా దాడి..

**- దాడిలో ఒక విటుడు, బాధ్యత మహిళ, ఆర్గనైజర్ అయినా ఒక మహిళను అరెస్ట్ చేసిన పోలీసులు**

**-. బోనకల్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు**

బోనకల్,సెప్టెంబర్ 14 నిజం చెపుతాం బోనకల్ మండల పరిధిలోని చిరునోముల గ్రామం లో ఉదయం నిమ్మతోట. మంగమ్మ ఇంట్లో వ్యభిచారం జరుగుతోందని సమాచారం రాగ టాస్క్‌ఫోర్స్, బోనకల్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేశారు. ఈ దాడిలో ఒక విటుడు, బాధిత మహిళ, ఆర్గనైజర్ ఐనా చిరునోములకు చెందిన మహిళను ను అధుపులోనికి తీసుకోని పంచనామా చేసి బోనకల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలియజేశారు..

# బాల్యవివాహ నిర్మూలన వ్యవస్థ కై అవగాహన కార్యక్రమాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బాల్య వివాహం అనేది నేరం అది పిల్లల ఆరోగ్యం విద్య మరి రక్షణల పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ మరియు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.బాల్యవివాహాలు అంతం చేయడం అంటే బాలికలను రక్షించడమే కాదు భారతదేశ భవిష్యత్తును కూడా రక్షించడం అని తెలిపారు బాల్యవివాహాల నిర్మూలన కొరకై ప్రపంచవ్యాప్తంగా చేపడుతున్న బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమం కూనవరం మసీద్ మౌలానా ఆశ్రఫ్ఫుజా, ఎండి ఇస్మాయిల్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే హెచ్చరిక బోర్డ్ మసీదు ప్రాంగణంలో అందరికీ కనిపించేలాగా పెట్టడం జరిగింది. బాల్యవివాహాలను రూపుమాపడానికి ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ఎయిడ్ సంస్థ 12, 13, 14 తారీకులలో అన్ని దేవాలయాలు చర్చిలు, మసీదులలో బాల్యవివాహాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని పురోహితులకు ఆలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహించిన యెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని,ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాల జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ లు చేపిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని,బాల్ వివాహముక్తుభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే లక్ష్యం.ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ మండల సోషల్ మొబలైజర్స్ జ్యోతి, మౌనిక, మరియు మత పెద్దలు పాల్గొన్నారు

# మొన్న పత్తి విత్తనాలు నేడు యూరియా కొరత తెచ్చి రైతుల ఆదాయానికి గండి వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..





.యూరియా రైతులకోసంబిఆర్ఎస్ పార్టీ పోరు బాట బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకత్వంలో ఇచ్చోడ మండల బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం.యూరియా కొరత పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి ఖండిస్తూ ఇచ్చోడ మండల కేంద్రంలో నిరసన తెలిపిన ఇచ్చోడ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఇచ్చోడ బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ క్రిష్ణరెడ్డి రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందిరైతులు ఇబ్బంది పడుతున్నా, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది.కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చిందిరైతు రాజ్యం కాదు..కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం-రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు కట్టుడు తప్ప ఎం చేసాడు సమాధానం ఉందా?ఒక్క సంచి యూరియా కోసం చెప్పులు, పట్టా పుస్తకాలు లైన్లో పెట్టి గంటలు తరబడి నిలబడి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని బిఆర్ఎస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షులు, ఏనుగు క్రిష్ణ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క యూరియా బస్తా కుడా దొరకని పరిస్థితి ఉంది అని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగారైతులు యూరియా కావాలని మొత్తుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది అని ఆయన అన్నారు.రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే%ం% కనీసం ఈ ప్రభుత్వలో చలనం లేదు అని ఆయన ఆరోపించారు.అటు రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత ఉంది అని తెలిపారు.%ఞాజూ% కేంద్రాల వద్ద యూరియా కోసం రాత్రంబవళ్ళు తిండి నిద్రా హారాలు మాని రైతులు పడిగాపులు కాసిన పరిస్థితి ఉంది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్తాయని కేసీఆర్ గారు ఎప్పుడో అన్నారు అని ఆయన గుర్తు చేశారు.కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని రైతులు బాధపడుతున్నారు అని ఆయన అన్నారు .కేసీఆర్ రాకున్నా మొదలు ఏ పరిస్థితులు ఉన్నాయో కాంగ్రెస్ పార్టీ వచ్చాక మళ్ళీ అవే పరిస్థితులు వచ్చాయి అని ఆయన తెలిపారు పత్తి,మొక్క జొన్న కాయదశకు పంట వచ్చింది ఈ రెండు మూడు రోజుల్లో యూరియా అందకపోతే దిగుబడి రాదు. రైతు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది అని ఆయన స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అనాడు అనేక ఆగం మాటలు మాట్లాడినారు,మాది రైతు ప్రభుత్వం అని మోసం మాటలు చెప్పారు.కాని ఇది రైతు రాజ్యం కాదు దగా రాజ్యాంగ మారింది అని ఆయన అన్నారు.2 లక్షల రుణమాఫీ అన్నారు, రుణమాఫీ పూర్తి గా చేయకుండా రైతులను మోసం చేసారు అని ఆయన అన్నారు.15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబందు ఎగొట్టారు అని ఆయన అన్నారు.వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు.వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు అని ఆయన తెలిపారు.ఒక్క యూరియా బస్తా ఇచ్చాడు చాతకాదు కానీ లక్ష యాభై వేల కోట్లతో మూసి రివర్స్ ఫ్రంట్ చేస్తా అంటాడు,రైతులకు ఒక్క యూరియా బస్తా ఇయ్యచేత కాదు కానీ లక్షల కోట్లతో ఫ్యూచర్ సిటీ కడుత అంటాడు రేవంత్ రెడ్డి,హామీల అమలు గురించి అడిగితే కేసీఆర్ అప్పులు చేసిండు అని మాట్లాడుతున్నారు అని ఆయన అన్నారు.మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది,ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది,ఇప్పటి కైనా కమిషన్ లు తీసుకునుడు ఢిల్లీకి మూటలు పంపుడు లాంటి పనులు, బుడ్డర ఖాన్ మాటలు మాట్లాడటము అపి పాలనా మీద ద్రుష్టి పెట్టి రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేసి ఇచ్చిన హామీలు అమలు చేయమని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముండే పాండరంగ్, ఎంపీటీసీ ఘుడ్గే సుభాష్,మాజీ ఎంపీటీసీ నర్వాడే రమేష్,గణేష్,%ాఖ% మైముద్, భీంరావ్, మహేష్, ప్రవీణ్, గోపు వినోద్, లక్ష్మి, పెంటన్న మరియు %దీ=ూ% పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.ం



# తెలుగు ప్రేక్షకులు గొప్ప సినిమాను కాపాడుతారు

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన తాజాచిత్రం 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. కౌశిక్ పెగల్లపాటి దర్శకుడు. షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. శుక్రవారం విడుదలైన తమ సినిమాకు ప్రేక్షకాదరణ లభిస్తోందంటూ మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ప్రెస్‌మీట్‌లో హీరో మాట్లాడుతూ.. "తెలుగు ప్రేక్షకులు దేవుళ్లు. గొప్ప సినిమాను కాపాడుతారు. ఈ సినిమా మంచి స్థాయికి వెళుతుంది. పవన్‌కళ్యాణ్ 'ఓజీ' వచ్చేంతవరకు ఆడుతుంది" అన్నారు. 'ఈ మూమెంట్‌ను ఎప్పటికీ సెలబ్రేట్ చేసుకుంటాన'ని డైరెక్టర్ చెప్పారు. 'మేము అనుకున్న దానికంటే డబల్ ఇంపాక్ట్ రెస్పాన్స్ వస్తోంద'ని నిర్మాత సాహు గారపాటి తెలిపారు. 'ప్రేక్షకుల స్పందన మాకు గొప్ప బలాన్నిచ్చింద'ని మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ అన్నారు.



# నాకు వచ్చేవాడు అలా ఫీల్ అయ్యేలా చేస్తా!

చాలా ఏళ్ల పాటు సింగిల్‌గా ఉన్న తమన్నా భాటియా సినిమాల్లో లిప్‌లాక్ సీన్స్ చేసేందుకు కూడా ఇష్టపడలేదు. బాలీవుడ్ నటుడు విజయ్‌వర్మతో పీకల్లోతు ప్రేమలో కూరుకుపోయిన ఈ మిల్కీ బ్యూటీ అతనితో మాత్రం ఘా టు ముద్దు సన్నివేశా ల్లో నటించింది. పెళ్లికి ముందే కొ న్నాళ్లు చెట్టాపట్టాలేసుకు తిరిగిన ఈ ఇద్దరూ తమ రొమాంటిక్ రిలేషన్‌ను సోషల్ మీడి యాలో షేర్ చేసుకుంటూ వచ్చారు. త్వరలోనే పెళ్లి చేసుకో బోతున్నారనే ప్రచారం జరిగిన కొన్ని రోజులకే ఈ ఇద్దరికీ బ్రేకప్ అ యింది. విజయ్‌వర్మ తో బ్రేకప్ తర్వాత తనకు కాబోయేవాడి విషయంలో చాలా శ్రద్ధ తీసుకుంటున్నానని చెప్తోంది తమన్నా.డియానా పెంటీతో కలిసి 'డూ యూ వాన్నా పార్టనర్' అనే అమెజాన్ ప్రైమ్ వీడియో షో చేసిన తమ న్నా తాజాగా మాట్లాడుతూ 'స్నేహితులు ఎప్పుడూ కలిసి వ్యాపారం చేయకూడదని నమ్ముతాను నేను. అదే నమ్మకంతో నా ఫ్రెండ్స్, బిజినెస్ ప్లాన్స్ చేసినా నో చెప్పాను. కానీ డియానా, నన్ను ఒప్పించేదాకా వదిలి పెట్టలేదు..' అంటూ చెప్పుకొచ్చింది. తమన్నా ఇంకా మాట్లాడుతూ తన లైఫ్ పార్ట్‌నర్ గురించి తెలిపింది.నేను ఓ గొప్ప జీవిత భాగస్వామిగా మారడానికి ప్రయత్నిస్తున్నా. నాకొచ్చేవాడు ఎలా ఉండాలంటే.. గత జన్మలో ఏదో ఉన్న గొప్ప పు ణ్యం చేసి ఉంటేనే, నాలాంటిది దక్కిందని ఫీల్ అవ్వాలి. ఆ అదృష్టవంతు డు ఎవ్వడైనా కావ చ్చు. అతనికి సర్వస్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా. అలాంటి వాడు నా జీవితంలోకి వస్తే నా ప్రేమనంతా పంచుతా. దానికి కొంత సమయం పట్టొచ్చు' అంటూ తమన్నా చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్‌మీడియాను షేక్ చేస్తున్నాయి.



# ఇడ్లీకడై నుంచి మీరా వచ్చింది

ధనుష్, నిత్యా మీనన్ జంటగా నటిస్తున్న కుటుంబ కథాచిత్రం 'ఇడ్లీ కడై'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో యువ కథానాయిక శాలినీ పాండే ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అక్టోబర్ 1 థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమ వుతోందీ సినిమా. విడుదల సమయం సమీపిస్తుండటంతో మూవీ టీమ్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది. ఇందులో భాగంగా సినిమాలోని పాత్రధారులను పరి చయం చేస్తూ ప్రత్యేక పోస్టర్లు విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన సత్యరాజ్, నిత్యామీనన్ పోస్టర్లు మంచి స్పందన దక్కించుకోగా తాజాగా శాలినీ పాండే 'మీరా' అనే పాత్రలో నటిస్తున్నట్టు ప్రకటించారు.

# బ్రహ్మాండమైన ప్రేక్షకాదరణతో ఆనందం

తేజ సజ్జా హీరోగా నటించిన తాజాచిత్రం 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శ కత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో మనోజ్ మంచు ప్రతినాయక పాత్ర పోషించగా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించింది. సెప్టెంబర్ 12న రిలీజైన ఈ చిత్రానికి ప్రస్తు తం థియేటర్లలో ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో మూవీటీమ్ శనివారం థాంక్స్‌మీట్ నిర్వహించిం ది. బ్రహ్మాండ్ బ్లాక్‌బస్టర్ పేరుతో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో హీరో తేజ మాట్లా డుతూ.. 'సినిమా చూసిన ప్రేక్షకులు ప్రత్యేకంగా రీల్స్ చేస్తూ ఈ సినిమా గురించి ప్రమోట్ చేస్తుంటే సంతోషం అనిపించింది" అన్నారు.మంచు మనోజ్ మాట్లాడుతూ.. "దాదాపు12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. నిన్నటి నుంచి ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు డైరెక్టర్ కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటా ను. ఇంతకుముందు ఎక్కడికి వెళ్లినా సినిమా ఎపుడు అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తానని వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది.అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను మాత్రమే నిలబెట్టలేదు..




# పొంగల్ దంగల్...

ఇయర్ ఎండింగ్ దగ్గర పడుతోంది. సంక్రాంతి సమీపిస్తోంది. దీంతో రిలీజ్ డేట్ ప్రకటిస్తున్న సినిమాల సంఖ్య పెరుగుతోంది. దీంతో పండగ ప్రత్యేక చిత్రాలపై సగటు సినీజీవికి ఆసక్తి పెరుగుతోంది. ఇందుకు కారణం లేకపోలేదు. నిరుడు ఇండస్ట్రీ ఏకమై ఒక్కమాటగా అనుకున్నన్ని సినిమాలనే రిలీజ్ చేశారు. మరి ఈసారి పరిస్థితి ఎలా ఉంటుందన్నదే అందరిలో ఆసక్తిని రేకెత్తించే అంశం. మొత్తంగా ఈసారి ఫిల్మ్ ఇండస్ట్రీలో పొంగల్ ఫెస్టివల్ కోడి పందేలను మించే దంగల్‌ను తలపించేలా ఉంది. సంక్రాంతి పండుగ తెలుగు చిత్రసీమకు ప్రత్యేకం. ఓ రకంగా చెప్పాలంటే, ఈ పండక్కి సినిమాలు విడుదల చేయడమనేది తెలుగు ఇండస్ట్రీలో సంప్రదాయంగా మారింది. అందుకే తమ సినిమా సంక్రాంతికి విడుదల చేసే అవకాశం వస్తే బాగుం టుందని కోరుకోని మేకర్ టాలీవుడ్‌లో ఉండరంటే అతిశయోక్తి కాదు.



# అనురాగాల బ్యూటీ

ఓ మంచి ప్రేమకథ, కుటుంబ విలువలు, తండ్రీకూతుళ్ల అనుబంధాలు కలగలిసిన భావోద్వేగభరితమైన కంటెంట్‌తో వస్తున్న చిత్రం 'బ్యూటీ'. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్, మారుతీ టీమ్ ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా నిర్మించాయి. విజయ్‌పాల్‌రెడ్డి అడిదల, ఉమేశ్ కుమార్ భన్సల్ నిర్మాతలు. 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ జేఎస్ఎస్ వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వర్తించారు.ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్‌వీ సుబ్రహ్మణ్యం అందించారు. సెప్టెంబర్ 19న విడుదలవుతున్న ఈ మూవీ ట్రైలర్‌ను హీరో నాగచైతన్య రిలీజ్ చేశారు. 'ఎప్పుడైనా నేను నిన్ను కొప్పడితే నన్ను అలా వదిలిపెట్టి వెళ్లకు' అని హీరో.. 'నిన్ను వదిలేసి వెళ్లడం అంటే.. నా ఊపిరి వదిలేయడమే కన్నా..' అంటూ హీరోయిన్ చెప్పే డైలాగ్స్ ప్రారంభమైందీ ట్రైలర్.

